ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

ఆదివారం 02, జులై 2023 16 పేజీలు


## జనగర్జన సభకు..

# సర్వం సిద్ధం

**సభలో పాల్గొననున్న అగ్రనేత రాహుల్ గాంధీ**

**నేడు కాంగ్రెస్‌లో చేరనున్న మాజీ ఎంపీ పొంగులేటి**

**మూడు రంగుల జెండాలతో ముస్తాబైన ఖమ్మం**

ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న నేటి తెలంగాణ జన గర్జన సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ ముఖ్య అతిథిగా పాల్గొనే ఈ సభకు సుమారు ఐదు లక్షల మందిని సమీకరించాలని టీపీసీసీ నిర్ణయించింది. ఇందుకు గాను నగర శివారులో ఎస్ఆర్ గార్డెన్ వెనుక భాగంలో దాదాపు వంద ఎకరాల ఖాళీ స్థలాన్ని ఈ బహిరంగ సభకు ఎంచుకున్నారు. ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. కాగా సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సభ కూడా ఇదే వేదికపై జరుగనుంది.

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం



2లో..



## తాటాకు చప్పుళ్లకు భయపడం

**చంపుతామంటూ పోస్టర్లు వేస్తారా..**

**ఇదేనా మీ సంస్కృతి**

**అధికార పార్టీపై పొంగులేటి ఫైర్**

ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం

ఎంత మందిని చంపుతారో.. చంపండి.. చట్టం మీ చుట్టమా.. ప్రజలు ప్రతి ఒక్కటీ గమనిస్తున్నారు.. ఇంకా ఎన్నో రోజులు లేదు.. మరో మూణ్ణెళ్లలో 2లో...













## జన గర్జన సభకు సర్వం సిద్ధం

కాంగ్రెస్ అగ్రనేత పాల్గొనే ఈ సభలో ఏఐసీసీ నేతలు, పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, తెలంగాణలోని పలువురు మాజీలు, ఎంపీలు, ఎమ్మెల్యే పాల్గొననున్నారు. నేడు సాయంత్రం 4గంటల నుండి సభ ప్రారంభం కానుంది.

**వంద ఎకరాల్లో బహిరంగ సభ**

మొత్తం వంద ఎకరాల స్థలంలో 40 ఎకరాల్లో సభ, మిగతా 60 ఎకరాల స్థలాన్ని వాహనాల పార్కింగ్ కోసం కేటాయించారు. బారికేడ్లు, షామియానాలు, కుర్చీలు, సౌండ్ సిస్టమ్ ఇతరత్రా ఏర్పాట్లు భారీగా చేస్తున్నారు. ఈ సభకు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాతో పాటు సూర్యాపేట, నల్లగొండ, మహబూబాబాద్, వరంగల్ జిల్లాల నుంచి కూడా పెద్ద ఎత్తున కార్యకర్తలను సమీకరించాలని పార్టీ నిర్ణయించింది.

**ముస్తాబైన ఖమ్మం**

జనగర్జన సభ కోసం ఖమ్మం నగరం ముస్తాబైంది. నగరంలో అడుగడుగునా మూడు రంగుల జెండాలే దర్శనమిస్తున్నాయి. ఎటు చూసినా.. కాంగ్రెస్ ఫ్లెక్సీలతో సుందరంగా మారింది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ జెండాలు, హోర్డింగ్‌లతో అలంకరించారు. పట్టణంలో ప్రధాన రహదారులు, చౌరస్తాలు, కూడళ్లు, విద్యుత్ స్తంభాలను కూడా కాంగ్రెస్ పార్టీ జెండాలు, ఫ్లెక్సీలతో అలంకరించారు.

**ప్రత్యేక ఆకర్షణలు**

పట్టణంలో దాదాపు 45 అడుగుల కటౌట్స్, 20 అడుగుల సర్కిల్ హోర్డింగ్‌లు, భారీ కటౌట్‌లు, పెద్ద పెద్ద బెలూన్స్ ఏర్పాటు చేశారు.

## తాటాకు చప్పుళ్లకు భయపడం

(మొదటి పేజీ తరువాయి..)

కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది.. అప్పుడు చూస్తాం మీ సంగతి అంటూ ఖమ్మం మాజీ ఎంపీ, బీఆర్ఎస్ రెబల్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికార పార్టీ నాయకులపై ఫైర్ అయ్యారు. నేటి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ జన గర్జన సభను విజయవంతం చేయాలనిఆయన కోరారు. శనివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే కాంగ్రెస్ పార్టీ తెలంగాణ జనగర్జన సభకు అగ్రనేత రాహుల్ గాంధీ హాజరౌతున్నారని, ఆ సభలోనే తాను, తనతో పాటు జిల్లాలోని అనేక మంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంతో వైభవంగా సభను నిర్వహించేందుకు తన అనుచరులు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గత నాలుగు రోజులుగా శ్రమిస్తున్నారన్నారు. లక్షలాది మందితో నిర్వహించే ఈ బహిరంగ సభను ఫెయిల్ చేయాలని అధికార పార్టీ అనేక కుయుక్తులు పన్నుతుందన్నారు. 1200 బస్సులను టీఎస్ఆర్టీసీని అడిగితే మొదలు 2 కోట్లు కట్టమన్నారని, ఈ తరువాత ఖాళీ లేదనే సమాధానమిచ్చారన్నారు. ప్రజలు ప్రయివేట్ వాహనాలను మాట్లాడుకుంటుంటే గ్రామ స్థాయిలో బెదిరింపులు చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియా కుమారుడి సభకు తెలంగాణలో ఇన్ని అడ్డంకులు సృష్టిస్తున్నారని, ఇదేనా మీ సంస్కృతి అని ప్రశ్నించారు. బహిరంగ సభకు తరలివచ్చే ప్రజలను అడ్డుకునేందుకు జిల్లాలో ప్రత్యేకంగా చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తున్నారని, ఎన్ని కుయుక్తులు పన్నినా ప్రజలను ఆపలేరని ఆయన స్పష్టం చేశారు. ఖమ్మం కార్పొరేషన్‌లో 30 గంటల పాటు నీళ్లు రావని ప్రకటన వెనుక దురుద్దేశ్యం ఉందని, అప్పటి దాకా నీల్లివ్వకుండా, సరిగ్గా మీటింగ్ సమయానికి పేద ప్రజలకు నీళ్లు వదిలి సభకు రాకుండా అడ్డుకోవాలని చూస్తున్నారనితెలిపారు. పొద్దుపొద్దున్నే పొంగులేటి ఖబర్దార్ అంటూ తనపై పోస్టర్లు వేసి, తన అనుచరుడు మువ్వా విజయ్‌బాబును చంపుతామని బెదిరింపులకు దిగుతున్నారని, ఎంత మందిని చంపుతారో చంపండి అని సవాల్ విసిరారు. ప్రజాస్వామ్య యుతంగా నిర్వహించుకునే సభకు ఇన్ని అడ్డంకులు సృష్టించి బెదిరింపులకు దిగడం ఏంటని ప్రశ్నించారు. మీ తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదన్నారు. రానున్న మూడు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని, అప్పుడు ప్రతిదీ లెక్కచెబుతామని హెచ్చరించారు. కొందరు అధికారులు గులాబీ చొక్కాలు వేసుకుంటే బాగుంటాదని ఎద్దేవా చేశారు. మీ చెంచాగిరికి కూడా సమాధానం చెప్పే రోజు దగ్గరలోనే ఉందన్నారు. ఏ కార్యకర్తకు చిన్న ఇబ్బంది జరిగినా మీటింగ్ నుండి వెంటనే అక్కడకు వస్తానని, నమ్ముకున్న కార్యకర్తల కోసం ఎంత వరకైనా వెళ్లడానికి సిద్ధమన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు నాలుగు రెట్లు ప్రజలతో తెలంగాణ జనగర్జనను నిర్వహిస్తున్నామని, జిల్లాలోని ప్రతి ఒక్కరూ సభను విజయవంతం చేయాలని కోరారు.



## పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్



కొత్తగూడెం ఎడ్యుకేషన్, జులై 1 - ప్రభాతవార్త: జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ గ్రూప్ 4 పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. లక్ష్మీదేవిపల్లి మండలంలోని శ్రీరామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో జరుగుతున్న పరీక్షలను ఆయన తనిఖీ చేశారు. జిల్లాలో 77 కేంద్రాల్లో 26910 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకావాల్సి ఉందని, ఉదయం నిర్వహించిన మొదటి పేపర్ పరీక్షకు 5194 మంది, సాయంత్రం నిర్వహించిన పేపర్2 పరీక్షకు 5328 మంది గైర్హాజరైనట్లు చెప్పారు. పరీక్ష ప్రశాంతంగా జరగడం పట్ల కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు.

## రామయ్య సేవలో ప్రముఖులు



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారిని శుక్రవారం తమిళనాడు రాష్ట్రం రవాణా శాఖ కార్యదర్శి టీ.ఎస్.వెంకటేష్ ఐఏఎస్, పంజాబ్ రాష్ట్ర అడిషనల్ డీజీపీ ప్రవీణ్‌కుమార్ సింగా ఐపీఎస్‌లు కుటుంబసమేతంగా విరివిగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం వేదపండితులు శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు.

## రూ.38వేల విలువ సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

చిట్యాల, జులై 1, ప్రభాతవార్త



మండలంలోని ఒడితల, దూత్‌పల్లి గ్రామాలకు చెందిన ఇద్దరు లబ్ధిదారులకు మంజూరైన రూ.38వేల విలువ చేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను జడ్పీటీసీ గొర్రె సాగర్, మండల పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, వైస్ ఎంపిపి నిమ్మగడ్డ రాంబాబు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ మడికొండ రవీందర్ రావుల చేతుల మీదుగా అందజేశారు. వినూత్నంగా లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పులి వెంకట్, సాంభలక్ష్మీ, గ్రామ శాఖ అధ్యక్షులు రాజగోపాల్, మేదరి కృష్ణ, నాయకులు వైకుంఠం, రామ్‌చందర్, సురేష్, రాజయ్య, కుమార్, కత్తి సతీష్ గౌడ్, గుండా రవీందర్, గ్రామస్థులు పాల్గొన్నారు.



## ఏఎన్ఎం సర్వీసు అందించుటకు టెండర్ల ఆహ్వానం

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

భద్రాచలం ప్రభాతవార్త: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గల ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల నందు, కళాశాల వసతి గృహము నందు ఏఎన్ఎం సర్వీస్ అందించుటకు గాను అర్హత కలిగిన ఎం ప్యానల్ డ్ ఔట్సోర్సింగ్ ఏజెన్సీ నందు టెండర్లు కోరుతున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తిగల టెండర్ దారులు ఈనెల 3వ తేదీ నుండి 10వ తేదీ వరకు ఉపసంచాలకులు ఐటీడీఏ భద్రాచలం కార్యాలయము నందు టెండర్ ఫారంలను రూ.2,500 డిడి రూపంలో చెల్లించి పొందాలని, అట్టి టెండర్లను ఈనెల 11వ తేదీ నుండి 14వ తేదీ వరకు డిడి(టిడబ్ల్యూ) కార్యాలయం, ఐటిడిఏ భద్రాచలం నందు సమర్పించాలని, ఆ టెండర్లన్నీ ఈనెల 15వ తేదీ ఉదయం 11 గంటలకు ఐటీడీఏ కార్యాలయం నందు తెరవబడునని, వివరములకు డిడి(టిడబ్ల్యూ) కార్యాలయం నందు గల ఫోన్ నెంబర్లు 9701315526, 7660002032లకు సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని ఆయన కోరారు.

# భద్రాచలం అభివృద్ధికి సీపీయంను ఆదరించండి



**-సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భద్రాచలం నియోజకవర్గ అభివృద్ధికి రానున్నఎన్నికల్లో సీపీయం పార్టీని ప్రజలు ఆదరించాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. దుమ్ముగూడెం గ్రామంలో గత రెండు రోజులుగా దుమ్ముగూడెం, చర్ల మండలాలకు చెందిన సీపీయం పార్టీ రాజకీయ శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. ప్రజా పోరాటాలే పరమావధిగా ఉన్న సీపీయం పార్టీ నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలపై పోరాడుతూ వారికి అండగా నిలుస్తుందని సీపీయం పార్టీ ఆధ్వర్యంలో భద్రాచలం నియోజకవర్గంలో చేసిన అభివృద్ధితో పోలిస్తే నేడు అభివృద్ధి గురించి మాట్లాడే ప్రజాప్రతినిధులే లేరని ఆయన అన్నారు. సీపీయం పార్టీ ఎమ్మెల్యే ఉన్న సమయంలో ప్రజలకు త్రాగునీరు, సాగునీరు తదితర మౌళిక సదుపాయాల కల్పనలో చేసిన పనుల తప్ప ఇప్పుడు జరిగిన అభివృద్ధి ఏమీ లేదని ఆయన అన్నారు. సీపీయం పార్టీ రైతాంగం, పోడు భూముల సమస్యలు, తునికాకు బోనస్ కార్మికుల పక్షాన నుండి నిరంతరం పోరాటం చేసిందని ఆయన గుర్తు చేశారు. ప్రజా సేవకులుగా ఉన్న సీపీయం పార్టీని గెలిపించడం ద్వారా నియోజకవర్గ అభివృద్ధి మరింత మెరుగ్గా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమాల్లో ఆ పార్టీ సీనియర్ నాయకుడు యలమంచి రవికుమార్, మండల కార్యదర్శి కారం పుల్లయ్య, చర్ల మండల కార్యదర్శి కారం నరేష్, యలమంచి వంశీకృష్ణ, మర్మం చంద్రయ్య, బందెల చంటి, యలమంచి శ్రీనుబాబు, మచ్చా రామారావు, బైరెడ్డి సతీష్, బ్రహ్మ నర్సింహారావు, పలువురు చర్ల, దుమ్ముగూడెం మండలాలకు చెందిన పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# పల్లె దవాఖానాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే రవీంద్రకుమార్

*చింతపల్లి,1జులై,ప్రభాతవార్త:*

పల్లె దవాఖానాలను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.శనివారం చింతపల్లి మండలం వింజమూరు గ్రామంలో పల్లెదవాఖానును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ



దవాఖానాలలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. పేద ప్రజల వైద్యానికి తెలంగాణ ప్రభుత్వం ఏటా వంద కోట్లు ఖర్చు చేస్తుందని అన్నారు.పేదలకు అత్యున్నత వైద్యం నేడు తెలంగాణలో ఆరోగ్యక్షలో ప్రభుత్వం అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.అదే గ్రామంలో రూ.1.23 కోట్లతో చేపడుతున్న బిటిరోడ్డు పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.అనంతరం మన ఊరు-మన ప్రభుత్వ పథకాలు కార్యక్రమంలో భాగంగా



చింతపల్లి మండలం వింజమూరు గ్రామంలో రూ.1.69కోట్ల అభివృద్ధి పనులకు,ధైర్యపురి తండాలో రూ.20లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటి చైర్మన్,చింతపల్లి జెడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, ఎంపిపి కొండూరు భవానిపవన్, స్థానిక సర్పంచ్ దండేటికార్ లలితాబాయిమోహన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి,చింతపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గున్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, రైతుబంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్‌రావు,మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గోపిడి కృష్ణారెడ్డి,ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్‌రావు,వర్కాల గ్రామ సర్పంచ్, చింతపల్లి మండల బిఆర్ఎస్ ప్రచార కార్యదర్శివ వింజమూరి రవి, ఉపాధ్యక్షులు ఎల్లంకి అశోక్,ఉజ్జిని రఘురాంరావు, ఎస్టీసెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్,ఎస్సీ సెల్ అధ్యక్షులుఆదిరాల కృష్ణయ్య,మహిళా అధ్యక్షురాలు పున్రెడ్డి సుమతిరెడ్డి,మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆరెకంటి మురళి,మార్కెట్‌కమిటి డైరెక్టర్ ఆరెకంటి చంద్రయ్య, బిఆర్ఎస్ నాయకులు ఉడుత అక్రం యాదవ్,దండేటికార్ ప్రసాద్,దండేటికార్ మోహన్, కుంభం శ్రీశైలంగౌడ్, బిచ్యనాయక్, చందర్‌నాయక్,ఈరటి మల్లేష్, కశగోని రవీందర్, బాదేపల్లి పులిరాజు,ఆలంపల్లి వెంకటయ్య,కేతావత్ జగన్ నాయక్,కాయితి బుచ్చిరెడ్డి,దాసరి తిరుపతయ్య, గంటెల ఆంజనేయులు,అశోక్,ఆంగోతు రవి,గ్రామశాఖ అధ్యక్షుడు ఆరెకంటి జంగయ్య,రాములు, ఎండి. ఖాలేద్, సిమర్ల శ్రీనుయాదవ్, రాములు, వీరయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గ్రూప్-4 పరీక్ష



*త్రిపురారం,1జులై,ప్రభాతవార్త:*

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆధ్వర్యంలో మండలంలో నిర్వహించిన గ్రూప్ -4 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.తహసీల్దార్, పరీక్షల రూట్ ఆఫీసర్ కెసి ప్రమీల తెలిపిన వివరాల మేరకు మండలంలోని 5పరీక్ష కేంద్రాలలో 1248మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా,ఉదయం నిర్వహించిన పరీక్షలో 995మంది,మద్యాహ్నం నిర్వహించిన పరీక్షలో966 మంది అభ్యర్థులు హాజరైనట్లు తెలిపారు. పరీక్షల నిర్వహణకు చేపట్టిన పకడ్బందీ చర్యలతో 77.32శాతం హాజరుతో ప్రశాంతంగా నిర్వహించినట్లు ఆమె తెలిపారు.ప్రభుత్వ నిబంధనలు,మార్గదర్శకాల మేరకు పరీక్షల విధుల్లో పాల్గొన్న అధికారులు,సిబ్బంది, పోలీస్, ఇతర సిబ్బంది సహకారంతో ప్రశాంతంగా ముగిసినట్లు తెలిపారు.

## పకడ్బందీగా గ్రూప్-4 పరీక్ష

*చండూరు,1 జులై,ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రూప్-4 పరీక్షను అధికారులు శనివారం మండల కేంద్రంలో పకడ్బందీగా నిర్వహించారు. 1992 మంది అభ్యర్థుల కోసం 6 పరిక్ష కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. మరియానికేతన్ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరిక్ష కేంద్రంలో ఒరిజినల్ గుర్తింపుకార్డులు లేవని నలుగురు అభ్యర్థులను అధికారులు పరీక్ష రాయనివ్వలేదు,మొదట పరీక్ష కేంద్రంలోకి పంపించి ఓఎంఆర్ షీట్ మీద హాల్‌టికెట్ నెంబర్ రాసిన తరువాత ఒరిజినల్ గుర్తింపు కార్డులు లేవని అధికారులు బయటకు పంపించడంపట్ల అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా సమయానికి రాలేదని ఇద్దరు అభ్యర్థులను పరీక్షకు అనుమతించలేదు.మొత్తం 1992 మంది అభ్యర్థులకు గాను, 1564మంది పరీక్షకు హాజరైనట్లు,428మంది గైర్హాజరు అయినట్లు అధికారులు తెలిపారు.

## బిజెపి శక్తి కేంద్ర ఇంచార్జిల సమావేశం



*చింతపల్లి,1జులై,ప్రభాతవార్త:*

చింతపల్లి మండల కేంద్రంలో మేరా బూత్ సబ్సే మజ్బూత్‌లో భాగంగా శనివారం చింతపల్లి మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో శక్తి కేంద్ర ఇంచార్జ్‌ల సమావేశంఏర్పాటు చేశారు. జాతీయ పార్టీ ఆదేశాల మేరకు పోలింగ్ బూత్ కమిటీలవారిగా పరిశీలనకై చింతపల్లి మండలానికి నియమించిన స్వల్పకాలిక విస్తారక్ రఘురాం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ చింతపల్లి మండల కేంద్రంలో ప్రతిబూతు కమిటి పూర్తి చేసి పటిష్ట పరచాల్సిన బాధ్యత శక్తి కేంద్ర ఇంచార్జ్‌లపైన ఉన్నదని, ప్రతి బూత్‌లో పన్నా ప్రాముఖ్‌లతో సహా నియమించి తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రతి బూత్ కమిటి బలోపేతం చేసుకుని ఎవరైనా బూతద్దం మార్చుకుని మేరాబూత్ సబ్సే మజ్బూత్ అనే నినాదాన్ని ముందుకు తీసుకెళుతూ బూతుని ప్రతిష్టపరుచుకోవాలని,అదేవిదంగా 9సంవత్సరాల ప్రధాని నరేంద్రమోదీ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వివరించారు. అనంతరం రాన్ను అసెంబ్లీ ఎన్నికలలో బూత్ స్థాయిలో ఎలా పనిచేయాలో శక్తి కేంద్ర ఇంచార్జ్‌లకు,బూత్ అధ్యక్షులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చనమోను రాములు, కురుమపల్లి సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్, ఎంపిటిసి అనిత, మండల ప్రధాన కార్యదర్శి మహేష్, సైదులు, జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాలనగేష్, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు గాదరి జంగయ్య, మండల ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్‌యాదవ్, మోర వెంకటరమణ,జక్కుల రమేష్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## పిహెచ్‌సిలో జాతీయ వైద్యుల దినోత్సవం

*హుజూర్‌నగర్‌రూరల్ జూలై 1 ప్రభాతవార్త*

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మండలంలోని లింగగిరి ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ సన ను ఆరోగ్యసిబ్బంది ఘనంగా సన్మానించారు. వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్రకార్యదర్శి ఇందిరాల రామకృష్ణ మాట్లాడుతూ వైద్యుడు భగవంతునితో సమానమని, తల్లిదండ్రులు జన్మనిస్తే వారు పునర్ జన్మనిస్తారని, కరోనా కాలంలో వారు ప్రాణాలను పణంగా పెట్టి కోట్లాది మందిని రక్షించిన వైద్యులను సన్మానించడం సమాజానికి గౌరవప్రదమన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది యరగాని హైమావతి, స్టాఫ్ నర్సులు జ్యోతి, స్వాతి, ఫార్మసిస్ట్ సంతోషి, వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## కడుపునొప్పి తాళలేక ఉరివేసుకుని మృతి

*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 1*



సింగరేణి మండలం పోలంపల్లి తండాకు చెందిన గుగులోతురవి ( 38) కడుపునొప్పి తాళలేక ఇంట్లో సీలింగ ప్యాన్‌కు ఉరి వేసుకుని శనివారం తెల్లవారు ఝూమున మృతిచెందాడు. బార్య సుజాత ఇచ్చిన పిర్యాదు మేరకు రాత్రి సమయంలో కడుపునొప్పి అని బాధపడుతుండగా స్తానిక ఆర్ఎంపి డాక్టర్ వద్దకు వెళ్లి నొప్పి తగ్గేందుకు టాబ్లెట్లు తెచ్చుకున్నారు కాగా తెల్లవారుఝూమున 3 గంటల సమయంలో కడుపునొప్పి వస్తుందని ఇంట్లోకి వెళ్లాడు, ఎంతకూ బయటకు రాకపోవడంతో భార్య కేకలు వేయగా ఇరుగుపొరుగు వారి వచ్చి తలుపులు తీయడంతో సీలింగ్‌ప్యాన్‌కు చీరకు ఉరివేసుకుని చనిపోయి ఉన్నాడు. దీనికి సంబందించి సుజాత కారేపల్లి స్టేషన్‌లో పిర్యాదు చేయగా ఎస్ఐ రామారావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రైలు నుండి జారిపడి యువతి దుర్మరణం

*మధిర, జూలై 01, ప్రభాతవార్త*



గుర్తు తెలియని యువతి రైలు నుండి జారీపడి దుర్మరణం చెందిన సంఘటన శనివారం జరిగింది. రైల్వే జిఆర్‌పి హెచ్‌సి వేణుగోపాల్‌రెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి... శనివారం మధ్యాహ్నం సుమారు గం. 2.00లకు ముందు కిమి. నెం. 537/10-12 మధిర - తొండల గోపవరం రైల్వే స్టేషన్ల మధ్యలో గుర్తు తెలియని స్త్రీ వయస్సు సుమారు 25 సంవత్సరాలు. ఏదో గుర్తు తెలియని దిగువకు వెళ్ళు రైలు బండిలో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు జారిపడి మృతిచెందింది. ఈమె వద్ద ఎటువంటి గుర్తింపు కార్డులు లభించలేదు. కేసుని ఖమ్మం జిఆర్పి ఎస్సై పి. భాస్కరరావు నమోదు చేయగా మధిర రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఎస్. వేణుగోపాల్‌రెడ్డి దర్యాప్తు చేస్తున్నారు. ఈమె ఆచూకి తెలిసిన యెడల 9963641484, 9493218856 నంబర్లను ఫోన్ చేయాలని హెచ్‌సి కోరారు.

## రహదారుల అభివృద్ధికి కృషి

*కామేపల్లి, జూలై 1 ప్రభాతవార్త:*



ముచ్చర్ల గ్రామ పంచాయతీలో రహదారుల అభివృద్ధికి శక్తివచన లేకుండా కృషి చేస్తున్నట్లు సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ తెలిపారు. వర్షాకాలంలో గ్రామంలోని పలు రహదారులు బురదమయంగా మారి స్దానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యం లో బురదమయంగా మారే అవకాశం ఉన్న గుంతలలో శనివారం మట్టితో పూడ్చి వేశారు.మట్టి తోలకాలు చేపట్టామన్నారు.ప్రధాన రహదారి పక్కన పైపులైన్ లీకేజీకి గురి కావడంతో మరమ్మత్తు పనులు చేశామని సర్పంచ్ తెలిపారు.

## సికెల్ సెల్ ఏనీమియా పరీక్షలను పర్యవేక్షించిన జిల్లా వైద్యాధికారి మాలతి

*కామేపల్లి, జూలై 1 ప్రభాతవార్త:*

తాళ్లగూడెం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంను జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి.మాలతి శనివారం సందర్శించారు.15 సంవత్సరాలలోపు విద్యార్థులకు రక్తహీనత సమస్య ఉండకూడదని ఉద్ధేశ్యంతో ప్రభుత్వం సికెల్ సెల్ ఏనీమియా పరీక్షలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.సీకెల్ సెల్ ఏనీమియా పరీక్షల అవశ్యకతపై అవగాహన కల్పించారు. 15ఏళ్లలోపు విద్యార్థులకు పరీక్షలు తప్పనిసరిగా చేయాలని వైద్యసిబ్బందని కోరారు.నిర్ధారణ పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఉచితంగా ప్రత్యేక మందులను ఇవ్వడం జరుగుతందని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్‌లు నెల్లూరి చందన,జి.శిరీష,హెచ్ఇవో బానోత్ దూప్‌సింగ్,హెల్త్ సూపర్‌వైజర్ ఎం.రాజు,ఎన్ఎంలు తాటి తులసి,ఎల్.చిన్ని, వైద్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు సుజాత తదితరులు పాల్గొన్నారు.




## రామయ్యకు రూ.1.75లక్షల విలువ గల వెండి పాత్ర బహూకరణ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి విజయవాడకు చెందిన ఇడుపు గంటి రాజారావు, నాగమణి, స్వర్ణకుమారి, మధు బిందులు 2.250 కేజీల బరువు గల రూ.1.75లక్షల విలువ గల వెండి పాత్రను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికి అందజేశారు. ఈ పాత్రకు స్వామి వారికి ఉపయోగించే వివిధ సేవలలో వాడతామని కార్యనిర్వహణాధికారి తెలిపారు.

## పర్ణశాలను సందర్శించిన తమిళనాడు ఐఏఎస్ అధికారి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల శ్రీసీతారామచంద్రస్వామి వారిని తమిళనాడు రాష్ట్రానికి చెందిన ట్రాన్స్ ఫోర్ట్ మినిస్టర్ సెక్రటరి టీఎస్ వెంకటేష్ ఐఏఎస్ కుటుంబసభ్యులతో కలిసి శనివారం స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీసీతారామచంద్రస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం ప్రక్కనే ఉన్న పంచవటి కుటీరాన్ని సందర్శించారు. సీతమ్మవారి నారచీరల ప్రదేశాన్ని సందర్శించి ఆనాటి చరిత్ర గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీ ఎస్సీ మల్లికార్జునబాబు, యూడీఆర్ఐ శివరాం రాథోడ్, ఆర్ఐ ముత్తయ్య, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులను సన్మానించిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా (డాక్టర్స్ డే)ను పురస్కరించుకుని దుమ్ముగూడెం మండలకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిలకా వెంకటరమణారెడ్డి డాక్టర్లను సన్మానించారు. దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న పేద ప్రజల మన్ననలను అందుకుంటున్న ఆర్ఎంపీ వైద్యుడు డా.ఎం.శేఖర్‌బాబును శాలువాలతో ఆయన సన్మానించాడు. ఈ సందర్భంగా డాక్టర్స్‌డే శుభాకాంక్షలను తెలియజేశాడు.



## విజయవంతమైన మెగా వైద్యశిభిరం

### -200ల మంది రోగులకు ఉచితంగా వైద్యపరీక్షలు మందుల పంపిణీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని ఆర్లగూడెం గ్రామంలో ఉన్న గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో నేషనల్ హ్యూమన్ రైట్స్ గుజ్జుల వేణుగోపాల్‌రెడ్డి, సీపీఐ పార్టీ జిల్లా సమితి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మెగా వైద్యశిభిరం విజయవంతమైంది. భద్రాచలానికి చెందిన నీరజ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు డా.శ్రీకాంత్‌రెడ్డి, డా.సబితారెడ్డి, డా.సుధాకర్‌రెడ్డి రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సుమారు 200ల మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెచ్ఎం ఐ.రామారావు, టీడీ ఎం.వసంత్, సీపీఐ పార్టీ నాయకులు ఆర్లగూడెం ఎంపీటీసీ పాయం లలిత, నోముల రామిరెడ్డి, తాటిపూడి రమేష్, కొర్సా రమేష్, పాయం రాజు, తదితరులు పాల్గొన్నారు.


## క్రీడా పాఠశాలకు ఎంపిక

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

క్రీడా పాఠశాల హకీం పేట హైద్రాబాద్‌లో ప్రవేశాలకు దుమ్ముగూడెం మండలం స్థాయి ఎంపికలు ఈ నెల 4వ తేదీన బాలురకు 5వ తేదీన బాలికలకు నిర్వహిస్తున్నట్లు దుమ్ముగూడెం ఎంఈవో సమ్మయ్య సున్నం సమ్మయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కే.రేగుబల్లి ఆశ్రమ పాఠశాలలో నిర్వహించే ఈ ప్రవేశాలకు క్రీడాంశాలలో 30 మీటర్ల ఫ్లైయింగ్ జంప్ షెటిల్ రన్, వర్టికల్ జంప్, 800ల మీటర్ల రన్, మెడిసిన్ బాల్‌పుట్ నిర్వహిస్తున్నట్లు 31.08.2023 నాటికి 8 సంవత్సరాల వయస్సు నిండి ఉండాలని 01.09.2014 -31.08.2015 మధ్య జన్మించి ఉండాలని మండలంలోని అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులను క్రీడా పోటీలను ఆయా తేదీల్లో పంపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మోడల్ స్కూల్ పాఠశాలలో విద్యార్థులు ఎంపిక విజయవంతం

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



ఐటీడీఏ భద్రాచలం పరిధిలో నిర్వహించబడుచున్న టీడబ్ల్యూ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని బాలురకి ఇంగ్లీష్ మీడియం నందు 2023-2024 విద్యా సంవత్సరానికి గాను టిడబ్ల్యూ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని నందు ఖాళీగా ఉన్న బ్యాక్లాగ్ సీట్ కొరకు 6,7,8,9 తరగతులకు బ్యాటరీ టెస్టులు, సంబంధిత క్రీడా ఈవెంట్లలో ప్రతిభ ఆధారంగా ఎంపికలు నిర్వహించబడినవి, 6వ తరగతి నందు కాళీగా ఉన్న 1 సీటుకు గాను 30 మంది, 7వ తరగతి నందు 1 సీటు గాను 20 మంది, 8వ తరగతి నందు 4 సీట్లకు గాను 30 మంది, 9వ తరగతి నందు 9 సీట్లకు గాను 25 మంది మొత్తం 85 మంది ఈ బ్యాటరీ హాజరైయ్యారు. ఈ ఎంపికలు శనివారం టిడబ్ల్యూ మోడల్ స్కూల్ కిన్నెరసాని ప్రిక్రీడా పాఠశాల మైదానం నందు వహించడం జరిగింది. తుది ఎంపికలు ఈ బ్యాటరీ టెస్టులకు హాజరయ్యారు. తుది ఎంపికలను ప్రాజెక్ట్ అధికారి అనుమతితో విడుదల చేయడం జరుగుతుంది. డాక్టర్ ఎం.వీరానాయక్, బుగ్గ వెంకటేశ్వర్లు, ఏ.నగేష్, బి.మోతిలాల్, వెంకన్న, రాంబాబు పాల్గొన్నారు.

## డాక్టర్స్ డే సందర్భంగా బిసిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యులకు సన్మానం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:



డాక్టర్స్ డే సందర్భంగా పురస్కరించుకొని భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో పనిచేస్తున్న డాక్టర్లకు బండారు చంద్రరావు(బిసిఆర్) ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ట్రస్ట్ కన్వీనర్ బండారు శరత్‌బాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతంలో మూడు రాష్ట్రాల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఆసుపత్రిగా భద్రాచలం ఏరియా హాస్పిటల్ పేరు తెచ్చుకోవడం అభినందనీయమని, కరోనా సమయంలో ఆసుపత్రి డాక్టర్స్, సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, సేవలు వెలకట్టలేనివని అన్నారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ యలమంచి రవికుమార్ మాట్లాడుతూ.. గిరిజన ప్రాంతమైన భద్రాచలం ఏరియా ఆసుపత్రి మండలాలలో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు సిబ్బంది వైద్యం విషయంలో విశేషమైన కృషి కొనసాగిస్తున్నారని కొనియాడారు. హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ ముదిగొండ రామకృష్ణ మాట్లాడుతూ.. కరోనా సమయంలో బిసిఆర్ ట్రస్ట్ సేవలు, కరోనా ఐసోలేషన్ కేంద్రంలో అందించిన సేవలు ఎంతో గొప్పవని, ట్రస్ట్ నిర్వాహకులు చేసిన అసమాన కృషిని అభినందించారు. అదేవిధంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో కరోనాతో చనిపోయిన వారి మృతదేహాలను ట్రస్ట్ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించడం సామాన్యమైన విషయం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవా కార్యక్రమాల జిల్లా ఇన్చార్జ్ ఎం.బాలనర్సారెడ్డి, గద్దం స్వామిలు ప్రసంగించారు. అనంతరం ఏరియా హాస్పిటల్‌లో పనిచేస్తున్న డాక్టర్లను, సిబ్బందిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఎం.రేణుక, వైవి రామారావు, పి.సంతోష్‌కుమార్, ఎన్.లీలావతి, జి.జీవనజ్యోతి, జి.లక్ష్మీకాంత్, ఎస్.భూపేందర్, జి.రామరాజు, కొరసా రవి, రిటైర్డ్ ఉపాధ్యాయులు అడపా రామ్, గోపాల్‌రావు, తూరుబాక ఎంపీటీసీ సభ్యులు బొల్లి సూర్యచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.


## ఉమ్మడి రాష్ట్రంలో రోటరీ సేవలు విస్తృతం చేస్తాం

### -రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-3150

### నూతన గవర్నర్ బూసిరెడ్డి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:

ఉభయ తెలుగు రాష్ట్రాలలో రోటరీ సేవలు విస్తృతం చేస్తామని రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-3150 2023-24 సంవత్సరానికి గాను నూతన గవర్నర్ బూసిరెడ్డి శంకర్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం భద్రాచలం పట్టణంలోని ఎస్.కన్వెన్షన్ హాల్‌లో ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ -3150 గవర్నర్ బూసిరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఇప్పటివరకు గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన తాళ్ళ రాజశేఖర్‌రెడ్డి నుండి శంకర్‌రెడ్డి నూతన గవర్నర్‌గా శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ఐటిసి యూనిట్ హెడ్ రోటరియన్ సిద్దార్థ మహంతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం రివర్సైడ్ అధ్యక్షులుగా బి.నాగార్జునరెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గా ప్రసాద్, గ్రీన్ భద్రాద్రి పాస్ట్ ప్రెసిడెంట్ భూపతిరావు తదితరులు పాల్గొన్నారు.



# నేటి జనగర్జన సభను విజయవంతం చేయండి

### - రాష్ట్రంలో కాంగ్రెస్‌దే అధికారం- నియోజకవర్గ పర్యవేక్షకుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



*మధిర, జులై 01, ప్రభాతవార్త*

ఖమ్మం జిల్లా కేంద్రంలో ఆదివారం పిసిసి ఆధ్వర్యంలో నిర్వహించిన తలపెట్టిన కాంగ్రెస్ పార్టీ జన గర్జన భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మధిర నియోజకవర్గ పర్యవేక్షకులు అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం మధిర నియోజకవర్గంలో పర్యటించిన మధిర పట్టణంలో పార్టీ కార్యాలయంలో మధిర, ఎర్రుపాలెం మండలాల ముఖ్య నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పునర్వైభవాన్ని పొందే దిశగా సమిష్ఠిగా ఐక్యతతో ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ప్రజలతో మమేకమై ముందుకు సాగుతుందన్నారు. సిఎల్‌పి నేత మధిర శాసనసభ్యులు, మల్లు భట్టి విక్రమార్క, పీపుల్ మార్స్ పాదయాత్ర రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో పేద, బడుగు, బలహీన వర్గాల్లో ధైర్యాన్ని, బలాన్ని నింపిందని అన్నారు. 9 ఏళ్ళ టీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరకపోగా నీరు, నిధులు, నియామకాలు హామీలకే పరిమితమయ్యారని ఆక్షేపించారు. పేదలకు ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తామని, రాహుల్‌గాంధి నిర్వహించిన భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో విడుదలతో పాటు గెలుపు లక్ష్యంగా ప్రజలతో మమేకమై ముందుకు సాగుతున్నామని, రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఎన్నికలకు ప్రచార వేదికగా పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సందర్భంగా మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీలో చేరనున్న వేదికగా నిర్వహిస్తున్న జనగర్జన బహిరంగ సభను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టీఆర్ఎస్ వ్యతిరేక రాజకీయ పార్టీలు అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు మిరియాల వెంకట రమణ గుప్తా, కౌన్సిలర్ కోనధని కుమార్, దార బాలరాజు, తూమాటి నవీన్‌రెడ్డి, కర్నాటి రామారావు, పారుపల్లి విజయకుమార్, బండారు నరసింహారావు, చిలివేరు బుచ్చి రామయ్య, బసవత్ వెంకట రమణ నాయక్, కోరంపల్లి చంటి, షేక్ జహంగీర్, కొండల ప్రసాద్, మాగం ప్రసాద్, కోట నాగరాజు, మోదుగు బాబు, మైలవరం చక్రి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

# జన గర్జనకు అడుగడుగునా ఆటంకాలే..

## సభకు తరలకుండా బిఆర్ఎస్ నాయకుల పరోక్ష యత్నాలు

*మధిర, జులై 01, ప్రభాతవార్త*

ఆదివారం ఖమ్మం జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న జనగర్జన మహా బహిరంగ సభను అడ్డుకునే దిశగా అధికార పార్టీ అన్ని విధాల చర్యలకు పూనుకుంది. ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు, సీఎల్పి నేత మార్చ్ పాదయాత్ర ముగింపు, మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తన అనుచరులతో కలిసి ఈ సభ వేదికలో కాంగ్రెస్ పార్టీలో చేరనుండటంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు సూర్యాపేట, నల్గొండ, మహబూబాబాద్, ములుగు జిల్లాల నుండి పెద్ద ఎత్తున శ్రేణులను తరలించి సభను విజయవంతం చేసేందుకు అటు కాంగ్రెస్ పార్టీ ఇటు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గం పెద్ద ఎత్తున కసరత్తు చేస్తున్నది. ప్రధానంగా బలి నిరూపణ వేదికగా కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లాతో పాటు తెలంగాణలో ఎన్నికల శంఖారావం పూరిస్తూ తొలి ప్రచార వేదికగా జనగర్జనను ప్రకటించటంతో పాటు కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం రాహుల్‌గాంధితో కూడిన ముఖ్య నేతలు ఈ సభ వేదికలో పాల్గొంటున్నట్లు పార్టీకి ప్రతిష్ఠగా మారింది. ఇదే క్రమంలో అధికార బీఆర్ఎస్ పార్టీని విభేదించి కాంగ్రెస్ పార్టీలో చేరిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తన ప్రభావాన్ని ప్రదర్శించాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. దీంతో ఎట్టి పరిస్థితిలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించే ఈ సభను పరోక్షంగా ఫెయిల్యూర్ చేయాలని అంతర్గత లక్ష్యంతో టీఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయిలో వార్డు స్థాయి నుండి పావులు కలుపుతోంది. ఈ క్రమంలో ఇప్పటికే ఆర్టిసి బస్సులను కేటాయించకపోవడం, ఇతర రవాణా సాధనాలుగా ఉన్న వాహనాలపై రవాణాశాఖ, పోలీస్‌శాఖలకు మౌఖిక ఆదేశాలతో నిబంధన పేరుతో తనిఖీలు చేసి ఎక్కడి వాహనాలను అక్కడే ఆపే దిశగా స్పష్టమైన సంకేతాలు ఇచ్చినట్లు సమాచారం. గ్రామాలలో ప్రత్యేకించి క్షేత్రస్థాయిలో నాయకత్వాన్ని ముందస్తు జాగ్రత్తలతో తమ పరిధిలోని వారిని సభకు తరలకుండా చూడాల్సిన బాధ్యతలను అప్పగించారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను పొందుతున్న పొందేందుకు దరఖాస్తులు చేసుకున్న వారిని కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకున్న వారికి జీఓ 58 ద్వారా లబ్ది పొందిన లబ్దిదారులకు సంబంధించి వీటిని రద్దు చేపిస్తామని మీకు ఏ ప్రభుత్వం పథకం వర్తింపకుండా చేస్తామని, మౌఖిక హెచ్చరికలతో కూడిన సందేశాలను చేరవేస్తుండటంతో గ్రామాలలో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. ఇది ఇలా ఉండగా ఎటువంటి నిర్బంధాలు హెచ్చరికలు జారీచేసినా ఖమ్మంలో జరిగే జనగర్జన బహిరంగ సభను విజయవంతం చేసేందుకు అవసరమైన అన్ని విధాల ప్రయత్నాలను ముమ్మరం చేసినట్లు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, పొంగులేటి శ్రీనన్న అనుచర వర్గం ధీమా వ్యక్తం చేయటం గమనార్హం. అవసరమైతే ద్విచక్ర వాహనాలతో సొంత వాహనాలతో సభకు తరలించేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం ప్రజాస్వామ్య యుతంగా జరుగుతున్న బహిరంగ సభను అడ్డుకునేందుకు ఇటువంటి నీతిమాలిన చర్యలకు ఉపక్రమించడం సిగ్గుచేటని, ఖమ్మంలో జరిగే జనగర్జన సభను విజయవంతం చేసి తీరుతామని కాంగ్రెస్ నేతలు పేర్కొంటున్నారు.

# ఫిజికల్ సైన్స్,బయోలాజికల్ సైన్స్ పరీక్షలు వేరు వేరు రోజులలో నిర్వహించాలి

*కామేపల్లి, జూలై 1 ప్రభాతవార్త:*

10వ తరగతి ఫిజికల్ సైన్స్,బయోలాజికల్ సైన్స్ పరీక్షలను వేరు వేరు రోజులలో నిర్వహించాలని తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరం రాష్ట్ర కార్య నిర్వహక అధ్యక్షులు పెసర ప్రభాకర్‌రెడ్డి కోరారు.తెలంగాణ బయోలాజికల్ సైన్స్ టీచర్స్ ఫోరమ్ ఆధ్వర్యంలో అధికారులను, ప్రజా ప్రతినిధులను కలిసి శనివారం లిఖిత పూర్వకంగా విన్నవించారు.6వ తరగతి నుండి 10వ తరగతి వరకు పరీక్షా పత్రం ఒకే విధంగా ఉండాలని, 10వ తరగతిలో ఫిజికల్ సైన్స్,బయోలాజికల్ సైన్స్ పరీక్షలు వేరు వేరు రోజులలో నిర్వహించాలని, 10వ తరగతిలో పిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ పరీక్షల గ్రేడ్‌లు వేరు వేరుగా చూపించాలని అన్నారు.రిజల్ట్ మాత్రం 2పేపర్లు కలిపే ఇవ్వడం వలన విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని, 10వ తరగతిలో పిజికల్ సైన్స్ పరీక్షలో పెయిల్ అయితే, బయోలాజికల్ సైన్స్ పరీక్షలో ఫైయిల్ అయితే బయోలాజికల్‌సైన్స్ పేపర్ల పరీక్ష రాసేలా అనుమ తిం చాలని, 6వ తరగతి, 7వ తరగతులలో సైన్స్ బుక్‌ను ఫిజికల్ సైన్స్ , బయోలాజికల్ సైన్స్ అంశాల వారీగా ప్రచురించాలని, 8 నుండి 10వ తరగతి వరకు భౌతిక శాస్త్రము, జీవ శాస్త్రములకు 100మార్కుల ప్రశ్నల పత్రాలుండాలని కోరారు.ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డికి, ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్, కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు, ఎస్‌సీఈఆర్‌టీ మూల్యాంకనం విభాగం అధికారులు, ఎస్‌సీఈఆర్‌టీ సెనేట్ మెంబర్ సువర్ణ వినాయక్‌ని, ఇతర అధికారులు, ప్రజా ప్రతిని రధులకు విన్నవించిన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి, పెసర ప్రభాకర్ రెడ్డి, వెంకటయ్య, మధుసూదన్‌రెడ్డి, మాణిక్యా రెడ్డి, అక్బర్, శ్యామ్ సుందర్, సత్యనారాయణరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, పాల్గొన్నారు.




## గ్రూప్ 4 అభ్యర్థులకు అల్పాహారం, అన్నవితరణ



*మధిర, జులై 01, ప్రభాతవార్త*

రాష్ట్ర వ్యాప్తంగా శనివారం నిర్వహించిన గ్రూప్ పరీక్షలకు సంబంధించి మధిర నియోజకవర్గ కేంద్రంలో జరిగిన పరీక్షలకు హాజరైన అభ్యర్థులకు పలు స్వచ్ఛంద సంస్థలు చేయూతనందించాయి. సేవా వికాసం సంస్థ ఆధ్వర్యంలో సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్‌లో అన్న వితరణ జరిగింది. వికాసం నిర్వాహకులు పార్ధసారథి, హరి గీత, చాంద్‌పాషా, శివ, ఇబ్రహీం, వాలంటీర్లు సురేష్, లక్ష్మి, లిహిత, నాగరాజు, సుమారు 200 మందికి అన్నవితరణతో పాటు మంచినీటి అందించారు. అలాగే ఎంప్లాయిస్ కాలనీకి చెందిన విశ్వశాంతి యూత్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పరీక్షలు రాసేందుకు వచ్చిన అభ్యర్థులకు యూత్ సభ్యులు ఎర్రగుంట రమేష్, కందుల రాంబాబు, కందుల పవన్ కళ్యాణ్, మందా ఆనంద్, నాగుల్‌మీరా, అంకె సాయి దుర్గ, ఉదయ్‌కుమార్ తదితరులు అల్పాహారం అందించారు. స్వచ్ఛంద సేవ భావంతో వీరు చేసిన కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అభ్యర్థులు అభినందనలు తెలిపారు.

## జనగర్జన సభను విజయవంతం చేయండి



*బోనకల్ ప్రభాతవార్త:*

బోనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు అధ్యక్షతన పత్రికా విలేకరుల సమావేశం శనివారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జనగర్జన బహిరంగ సభ మధిర నియోజకవర్గ ఇన్చార్జి, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే, నాగర్ కర్నూల్ డిసిసి అధ్యక్షులు వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మల్లు భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 1300 కిలోమీటర్లు, 107 రోజులు పూర్తి అయిన సందర్భంగా రేపు ఖమ్మం పట్టణంలో ఎస్.ఆర్ గార్డెన్ వద్ద నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ భారీ బహిరంగ సభ జనగర్జనను విజయవంతం చెయ్యాలని అన్నారు. మధిర నియోజకవర్గం నుండి 50,000 మందితో జనసమీకరణ జరిగిందని, ఐదు లక్షల మందితో నిర్వహిస్తున్న ఈ భారీ బహిరంగ సభలో కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పాల్గొంటున్నారని, పాదయాత్ర విజయవంతంగా పూర్తి చేసుకున్న మల్లు భట్టి విక్రమార్కకి రాహుల్ గాంధీ చేత భారీ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనదని, ఈ జన గర్జన సభలో ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వారి అనుచరగణం కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అవుతున్నారని, రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ముందు ముందు బిఆర్ఎస్ పార్టీ బీజేపీ పార్టీ నుంచి భారీ చేరికలు ఉంటాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్ రద్దు చేస్తామని పోడు భూములకు రిజిస్ట్రేషన్ పట్టాలు అందజేస్తామని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాయకులు పైడిపల్లి కిషోర్, బంధం నాగేశ్వరరావు, కర్నాటి రామకోటేశ్వరరావు, వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్, మైనేనీ నారాయణ, బద్రు నాయక్, సత్యనారాయణ ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# బీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా తులసిరెడ్డి ఏకగ్రీవం

**- పాల్గొన్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**




సుజాతనగర్, జూలై 1 - ప్రభాతవార్త: బీఆర్ఎస్ పార్టీ సుజాతనగర్ మండల అధ్యక్షుడిగా రెడ్డెం తులసిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. మండల కేంద్రంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సమక్షంలో 90 శాతం మంది ప్రజా ప్రతినిధులు అంగీకారంతో సుజాతనగర్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడితో పాటు రైతు సమన్వయ కమిటీ కన్వీనర్గా పెద్దమళ్ల నరేందర్ ప్రసాద్, గ్రామ కమిటీ అధ్యక్షుడిగా వేములపల్లి సత్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. వారికి ఎమ్మెల్యే శాలువ కప్పి సన్మానించారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో పనచేసే వారికి పదవులు తప్పకుండా వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్రావు, కంచర్ల చంద్రశేఖర్రావు, ఎంపీపీలు భూక్యా సోనా, బదావత్ శాంతి, ఏఎంసీ ఛైర్మన్ భూక్యా రాంబాబు, ఆత్మకమిటీ ఛైర్మన్ బత్తుల వీరయ్య, సొసైటీ ఛైర్మన్ మండె వీరహన్మంతరావు, శ్యాంసుందర్రెడ్డి, బత్తుల మానస, పెద్దమళ్ల శోభారాణి, మూడ్ గణేష్, వీరాభీ, లావుడ్యా సత్యనారాయణ, ఎంఏ రజాక్, కాసుల వెంకట్, దామోదర్ యాదవ్, రావి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## స్థిరమైన అభివృద్ధి కోసమే సహకార వ్యవస్థ: కొత్వాల

పాల్వంచ, జూలై 1 - ప్రభాతవార్త:



స్థిరమైన అభివృదినద కోసం సహకార వ్యవస్థ దోహదపడుతుందని డీసీఎంఎస్ వైస్ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా పాల్వంచ సహకార సంఘం ఎదుట కొత్వాల సహకార పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ప్రజల మధ్య సంబంధాలు, స్థానిక వనరులు పెంపొందించడం, స్థానిక సమానత, సామాజిక భాగస్వామ్యం పరిరక్షణ లాంటి కీలక అంశాలు సహకార వ్యవస్థలో అంతర్లీనంగా ఉన్నాయన్నారు. ఉత్పత్తులు, సేవారంగం, పంపిణీ రంగాల్లో సహకార వ్యవస్థ అత్యంత విలీనమైన శక్తిగా ఉంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో కాంపెల్లి కనకేష్, కనగాల నారాయణరావు, సామా జనార్ధన్రెడినడ, చౌగాని పాపారావు, ఎర్రంశెట్టి మధుసూధన్రావు, జరబన సీతారాంబాబు, సొసైటీ సీఈవో లక్ష్మీనారాయణ, సురేందర్రెడ్డి, లక్ష్మీ, శోభారాణి పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్లో సీట్ల భర్తీ కోసం ఎంపికలు

పాల్వంచ, జూలై 1 - ప్రభాతవార్త:



ఐటీడీఏ భద్రాచలం పరిధిలో నిర్వహించబడుతున్న టీడబ్ల్యూ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని బాలురకు ఇంగ్లీష్ మీడియంలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను టీడబ్ల్యూ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసానిలో ఖాళీగా ఉన్న బ్యాక్లాగ్ సీట్ల కోసం 6,7,8,9 తరగతులకు బ్యాటరీ టెస్టులు, ఎంపికలు నిర్వహించారు. ఎంపికల ఆధారంగా 6వ తరగతిలో 1 సీటుకు గాను 30 మంది, 7వ తరగతిలో 1 సీటుకు గాను 20 మంది, 8వ తరగతిలో 4 సీట్లకు గాను 30 మంది, 9వ తరగతిలో 9 సీట్ల కోసం 25 మంది మొత్తం 85 మంది ఈ బ్యాటరీ టెస్టులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం. వీరానాయక్, బుగ్గ వెంకటేశ్వర్లు, శ్రీనగేష్, మోతిలాల్, వెంకన్న, రాంబాబు పాల్గొన్నారు.

## ప్రధాన ఆస్పత్రి ఆవరణలో నర్సింగ్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన


కొత్తగూడెం, జూలై 1 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం కార్పోరేట్ ప్రధాన ఆస్పత్రి ఆవరణలో నూతనంగా నిర్మించ తలపెట్టిన నర్సింగ్ స్కూల్ భవనానికి శనివారం డైరెక్టర్ ఎన్.బలరాం భూమి పూజ చేశారు. శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఎంవో డాక్టర్ వెంకటేశ్వరరావు, జీఎం పర్సనల్ కే.బసవయ్య, జీఎం వర్క్షాప్ గణపతి, జీఎం సెక్యూరిటీ బీఆర్ దీక్షితులు, డీజీఎం రాజశేఖర్, డాక్టర్ సుజాత, డాక్టర్ విక్టర్, ప్రధాన ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పొంగులేటిని కలిసిన మాజీ ఎంపీపీ

చంద్రుగొండ, జూలై 1 - ప్రభాతవార్త:



మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మాజీ ఎంపీపీ గుగులోత్ బాలు శనివారం ఖమ్మం క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ నెల రెండవ తేదీన జరగబోయే జన గర్జన బహిరంగ సభకు భారీగా జనాలను తరలించేందుకు తనవంతు కృషి చేస్తానిన బాబు అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది సీట్లు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జనగర్జన సభను విజయవంతం చేద్దాం: నాగ సీతారాములు

చుంచుపల్లి, జూలై 1 - ప్రభాతవార్త:

ఖమ్మంలో ఆదివారం జరిగే జనగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని టీపీసీసీ మెంబర్ నాగా సీతారాములు పిలుపునిచ్చారు. మండలంలోని విద్యానగర్ కాలనీలో జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాసరావుతో కలిసి ఆయన మాట్లాడుతూ... మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరిక నేపద్యంలో రేపు ఖమ్మంలో నిర్వహించతలపెట్టిన తెలంగాణ జనగర్జన బహిరంగ సభను విజయవంతం చేసేందుకు నియోజకవర్గం నుంచి భారీ స్థాయిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి రాజశేఖర్, మడిపల్లి శ్రీనివాసులు, అజ్మీరా మోహన్, లోశెట్టి నాగార్జున, అమడగాని జయప్రకాష్, తేజావత్ శ్రీనివాస్, శ్రీకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హీరో కంపెనీ అధినేత బ్రిజ్ మోహన్లాల్ ముంజల్ 100వ జయంతి సందర్భంగా రక్తదానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:

హీరో కంపెనీ అధినేత బ్రిజ్ మోహన్లాల్ ముంజల్ 100వ జయంతి సందర్భంగా భద్రాచలం జాబిల్లి హాస్పిటల్ నందు హీరో కంపెనీ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. అనంతరం గ్రేస్ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ హీరోం షోరూం అధినేత డాక్టర్ భరత్బాబు, డాక్టర్ భార్గవి, డాక్టర్ సుమన్, లైన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పోలీస్ అధికారి

**- ఆందోళన చెందుతున్న అభ్యర్థికి సాయం**

కొత్తగూడెం క్రైం, జూలై 1 - ప్రభాతవార్త:



ఓ పోలీస్ అధికారి చేసిన పనిని చూసిన వారంతా శభాష్ పోలీస్ అంటూ మెచ్చుకుంటున్నారు. గ్రూప్ 4 పరీక్షకు హాజరైన ఓ మహిళా అభ్యర్థికి సాయం చేశారు. రామవరం భారత్ పబ్లిక్ స్కూల్ పరీక్షా కేంద్రానికి వచ్చిన అభ్యర్థి హాల్ టిక్కెట్పై గెజిటెడ్ అధికారి సంతకం చేయించాలని సిబ్బంది చెప్పడంతో ఏం చేయాలో తెలియక ఆందోళన చెందుతూ కొత్తగూడెంలోని చుంచుపల్లి జూనియర్ కాలేజీకి వెళ్లింది. అక్కడ ఎవరిని అడగాలో తెలియక సతమతమవుతున్న తరుణంలో రిజర్వు ఇన్స్పెక్టర్ కామరాజు వెంటనే సదరు అభ్యర్థిని పలకరించారు. వెంటనే ఆమె పరిస్థితిని తెలుసుకొని గెజిటెడ్ అధికారి సంతకం చేయించి ఆలస్యం కాకుండా ఉండేందుకు పోలీస్ వాహనంలో మరలా రామవరం పరీక్షా కేంద్రంలో దించారు. ఇది చూసిన ఇతర పోలీసులు ఆయనను అభినందించారు. సదరు అభ్యర్థిని ఆర్ఐ కామరాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు కల్పించాలి

**- పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు సింగరి వెంకటేష్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు కనీస సౌకర్యాలు కల్పించాలని, రోగులు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు సింగరి వెంకటేష్ అన్నారు. శనివారం రోజు ఆయన నిర్మల్ ప్రభుత్వ ఆసుపత్రిలోని పరిసరాలను, అక్కడ నెలకొన్న సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగడానికి మంచినీరు లేక ప్రైవేటు కిరాణా దుకాణాల్లో కొనుక్కునే పరిస్థితి ఏర్పడిందన్నారు. అలాగే మరుగుదొడ్లు, మూత్రశాలలు సరిగా లేవని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. బెడ్లపైన బెడ్షీట్ లేక, గంటల తరబడి పేషెంట్ వేచి ఉండే పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వ పరంగా సిటీ స్కాన్లేక ఇదే ఆసుపత్రిలో సీటి స్కాన్ ప్రైవేటు వ్యక్తుల చేత సూచించే పరిస్థితి ఏర్పడిందన్నారు. కావున ప్రభుత్వ అధికారిని వెంటనే నియమించాలని, వాటర్ప్లాంట్ను ఏర్పాటుచేయాలని, ఈ సమస్యలన్నిటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. లేనియెడల అన్ని సంఘాల నాయకులతో ఆందోళనలు చేపడుతామని అధికారులకు హెచ్చరించారు.

# గూడెంలో సింగరేణి వీధి కుళాయిలను పునరుద్ధరించాలి

- వార్డుకు ఒక వాటర్ ట్యాంకును యాజమాన్యం మంజూరు చేయాలి
- హెడ్డాఫీస్ ఎదుట బీఎస్పీ వినూత్న నిరసన
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 1 - ప్రభాతవార్త:



కొత్తగూడెం వ్యాప్తంగా వీధి కుళాయిలు సింగరేణి యాజమాన్యం పునరుద్ధరించాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్థానిక సింగరేణి హెడ్డాఫీస్ ఎదురుగా పార్టీ శ్రేణులతో కలిసి కళ్లకు గంతలు కట్టుకొని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. కిన్నెరసాని మంచినీటి పథకాన్ని ప్రారంభించక ముందు కొత్తగూడెం పట్టణంలో సింగరేణి యాజమాన్యం వీధి కుళాయిలను ఏర్పాటు చేసి కార్మిక, కార్మికేతర ప్రాంతాల్లో మంచినీటిని సరఫరా చేసేదని గురునత చేశారు. కొత్తగూడెం పట్టణంలో మార్చి నుంచి ఇప్పటి వరకు నెలలో 10 రోజులు కూడా కిన్నెరసాని మంచినీరు సక్రమంగా సరఫరా జరగడం లేదని, నిత్యం ప్రజలు మంచినీటి కోసం నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కిన్నెరసాని పైప్‌లైన్ పూర్తిగా పాడైపోయి ఎన్ని మరమ్మతులు చేసినా ప్రజల సొమ్ము దుర్వినియోగం అవుతుందని, తప్ప నీటి సరఫరా మాత్రం జరగడం లేదని ఆరోపించారు. సీఎస్ఆర్ నిధుల కింద కొత్తగూడెం ప్రజలకు మంచినీటి సరఫరా చేసే బాధ్యతను సింగరేణి యాజమాన్యం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్‌రావు, మాలోత్ వీరు నాయక్, శనిగరపు నిరంజన్ కుమార్, నాగుల రవికుమార్, జరుపల కల్యాణ్, మాలోత్ పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ హామీని స్వాగతిస్తున్నాం

- గిరిజనులు కాని వారికి కూడా పోడు హక్కుపత్రాలు ఇవ్వాలి

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 1 - ప్రభాతవార్త:



గిరిజనేరుతులకు కూడా పోడు హక్కు పత్రాలు ఇవ్వాలని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని తాము స్వాగతిస్తున్నామని షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మెర శ్రీనివాస్ అన్నారు. శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సీఎం కేసీఆర్ ఆసీఫాబాద్ జిల్లాలో గిరిజన పోడు భూమి రైతులకు పట్టాలు పంపిణీ కార్యక్రమంలో గిరిజనులు కానీ పోడు రైతులకు హక్కుపత్రాలు ఇస్తామని చెప్పారని, గిరిజనేతర సాగు రైతులు పంట పండించాలన్న రైతు రుణం పొందాలన్న పండించిన పంట మార్కెట్‌కు తరలించాలన్న హక్కు లే దిక్కులేక హరిగోశ పడుతున్నారని, గిరిజన రైతులతో పాటు గిరిజనులు కానీ రైతులకు సీఎం కేసీఆర్ త్వరితగతిన హక్కు పత్రాలు అందజేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. రజిని, అంబేద్కర్, వెంకటేశ్వర్లు, రాంమూర్తి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను సన్మానించిన సీఈ

పాల్వంచ, జూలై 1 - ప్రభాతవార్త:

కేటీపీఎస్ 7వ దశలో గత నెల 23 నుంచి 27వ తేదీ వరకు నిర్వహించిన తెలంగాణ స్టేట్ జెన్కో ఇంటర్ ప్రాజెక్టు ఉమెన్స్ గేమ్స్, జెంట్స్ లాన్ గేమ్స్ క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనపర్చి వివిధ పోటీల్లో రాష్ట్రస్థాయిలో ప్రతమ, ద్వితీయ, తృతీయ స్థానాలు, టోర్నమెంట్ ఛాంపియన్‌షిప్ సాధించిన క్రీడాకారులను సీఈ ప్రభాకర్‌రావు తన కార్యాలయంలో సన్మానించారు. మహిళా క్రీడాకారులు పార్వతి, చిన్నారి, నాగమణి, వనిత, ఏఈ శ్రీవల్లి, ఏఏవో శ్రీలక్ష్మి, కల్యాణి, రెహానా, మౌనిక, సునీతలను, అదే విధంగా వీరస్వామి, రాజు, వెంకటేశ్వర్లు, సతీష్, వాసులను సన్మానించారు. ఓవరాల్ ఛాంపియన్‌సిప్ సాధించిన కల్యాణిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ సివిల్ మెక్షవీర్, వెంకటేశ్వర్లు, పద్మజ, రాధా కృష్ణ, నరసింహారావు, వీరస్వామిరాజులు పాల్గొన్నారు.



## గడల పుట్టినరోజును విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 1 - ప్రభాతవార్త:



డాక్టర్ జీఎస్ఆర్ ట్రస్టు చైర్మన్, హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు పుట్టినరోజును ఘనంగా నిర్వహించి వేడుకలను జయప్రదం చేసిన ప్రతీ ఒక్కరికీ ట్రస్టు కో ఆర్డినేటర్ మోదుగు జోగారావు ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గాన్ని దత్తత తీసుకొని విద్యా, వైద్యం, ఉపాధి వంటి సేవా కార్యక్రమాలను ప్రతీ ఇంటికి ప్రతీ గడపకు కల్పిస్తున్న గడల శ్రీనివాసరావుకు పుట్టినరోజు సందర్భంగా కొత్తగూడెం క్లబ్‌లో గజమాలతో కనీ, వినీ ఎరుగని రీతిగా నిర్వహించిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు, జీఎస్ఆర్ యువసేన మిత్రులకు, జీఎస్ఆర్ ట్రస్టు సభ్యులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## కార్తీక్‌కు నివాళులర్పించిన మాలమహానాడు నాయకులు

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 1 - ప్రభాతవార్త:



జిల్లాలోని అశ్వారావుపేట నియోజకవర్గం అధ్యక్షుడు నార్సింగ్ కార్తీక్ దశదిన కర్మలకు మాలమహానాడు నాయకులు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మాలమహానాడు తరపున దాతలు అందించిన సాయాన్ని ఆయన కుటుంబానికి అందించారు. మాలమహానాడు మీకు ఎల్లప్పుడు తోడుగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పూల రవీందర్, గుడివాడరాము, వాడపల్లి రమేష్, ధర్మ, సాయి, రాజా, కార్తీక్, నాదికోల వెంకన్న, బాబు, మండపాటి రవి, సంతోష్, సురేష్, బాబుజీ, అనీల్, దుర్గ పాల్గొన్నారు.

## సహకార రంగంలో రెండంచెల విధానాన్ని ప్రవేశపెట్టాలి

అశ్వాపురం,జులై01,ప్రభాతవార్త.

సహకార రంగంలో రెండంచెల విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతూ తెలంగాణ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కేంద్రకమిటి సభ్యులు బి బాలరాజు ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నాభోజన విరామసమయంలో నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సహకార బ్యాంకు ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, సహకార బ్యాంకులకు ప్రభుత్వం మూలధనం చేరూర్చాలని కోరారు. నిరసన కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.




## జామాయిల్ తోటలో అగ్నిప్రమాదం

-మంటలు ఇళ్లకు వ్యాపించకుండా అదుపుచేసిన ఫైర్ సిబ్బంది

-సర్పంచ్, కార్యదర్శిలను అభినందించిన గ్రామస్థులు

ములకలపల్లి, జూలై 1 ప్రభాతవార్త :



ఓ జామాయిల్ తోటలో నిప్పంటుకుని తోట దగ్ధమైన సంఘటన శనివారం మండల పరిధిలోని జగన్నాథపురంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి వివరాలిలా ఉన్నాయి. జగన్నాథపురం గ్రామ శివారులో జామాయిల్ తోటకు నిప్పంటుకోవడంతో జామాయిల్‌తో పాటు శతాబ్ధకాలంగా ఉన్న ఓ వృక్షం అగ్నికి ఆహుతైంది. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ గడ్డం భవానీ, కార్యదర్శి ఇబ్రహీంలు కొత్తగూడెం అగ్నిమాపక శాఖకు సమాచారం అందించడంతో హుటాహుటీన ఫైరింజన్ అక్కడకు చేరుకుంది. ఈ మంటలు పక్కనే ఉన్న ఇళ్లకు వ్యాపించకుండా నాలుగు గంటలపాటు శ్రమించి మంటలను అదుపుచేశారు. సర్పంచ్, కార్యదర్శి చొరవతో పెద్ద ప్రమాదం తప్పడంతో గ్రామస్థులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## జనగర్జన సభను విజయవంతం చేయండి

చుంచుపల్లి, జూలై 1 - ప్రభాతవార్త:



ఆదివారం ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరగే తెలంగాణ జన గర్జన సభను విజయవంతం చేయాలని జిల్లాకాంగ్రెస్ పార్టీ నాయకుడు పసుపులేటి వీరబాబు, ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి మాలోత్ కోటేష్‌నాయక్‌లు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి మాజీ కేంద్ర మంత్రివర్యులు రేణుకా చౌదరిఅనుచరులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. కేసీఆర్ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టిన కూడా కాంగ్రెస్ పార్టీ సభ సక్సెస్ చేసి తీరుతామని అన్నారు. ఈ నిరంకుశ పాలనకు తొందరలోనే అంతమొందిస్తామని అన్నారు.

## మున్సిపాలిటీకి రాష్ట్రస్థాయి అవార్డు

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 1 - ప్రభాతవార్త:

కొత్తగూడెం మున్సిపాలిటీకి రాష్ట్రస్థాయి అవార్డు దక్కింది. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మిని ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు ఘనంగా సన్మానించారు. మున్సిపాలిటీకి సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ రంగాల్లో రాష్ట్రస్థాయి అవార్డును సాధించి మంత్రులు కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్‌ల చేతుల మీదుగా చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి అందుకున్నారు. ఈ సందర్భంగా శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో శాలువా కప్పి సత్కరించి స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రశాంతంగా గ్రూప్4 పరీక్ష

**- ఉదయం పరీక్షకు 21,582, మధ్యాహ్నం పరీక్షకు 21,716 మంది హాజరు**

**- పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్**





కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూలై 1 - (ప్రభాతవార్త): జిల్లాలో శనివారం జరిగిన గ్రూప్4 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మొత్తం 77 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా మొత్తం 26,910 మందికి హాల్ టిక్కెట్లు జారీ చేశారు. ఉదయం పరీక్షకు 21,582 మంది హాజరుకాగా 5382 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం పరీక్షకు 21,716 మంది హాజరుకాగా 5194 మంది గైర్హాజరయ్యారు. పలు పరీక్షా కేంద్రాలను కలెక్టర్ అనుదీప్ సందర్శించి తనిఖీ చేశారు. పరీక్షా సమయం కంటే 15 నిమిషాలు ముందుగానే పరీక్షా కేంద్రాల గేట్లు మూసివేయనున్నట్లు తెలియడంతో అభ్యర్థులంతా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. జిల్లాలో 77 పరీక్షా కేంద్రాల్లో 77 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 77 మంది లైజన్ ఆఫీసర్లు, 36 మంది రూట్ ఆఫీసర్లు నియమించారు. పరీక్షా కేంద్రాల్లోకి వెళ్లే సమయంలో అభ్యర్థులను నిశిత పరిశీలన చేయాలని, అభ్యర్థులు ఆభరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్‌ఫోన్‌లు వెంట తీసుకురాకుండా చూశారు. జిల్లా ఎస్పీ వినీత్ పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. కట్టుదిట్టమైన భద్రత నడుమ పరీక్షలు జరిగాయి.

# డాక్టర్ మెడికల్ అకాడమీలో డాక్టర్స్‌డే సంబురాలు

ఖమ్మం కార్పొరేషన్, (ప్రభాతవార్త): డాక్టర్స్ డేను పురస్కరించుకుని వైద్యుల యొక్క ప్రాముఖ్యతను తెలిపే విధంగా ఎంతోమంది విద్యార్థులను డాక్టర్ కోర్సుకు పంపిస్తున్న ఖమ్మంలోని డాక్టర్స్ మెడికల్ అకాడమీ విద్యార్థులు వినూత్నంగా ర్యాలీ నిర్వహించారు. డాక్టర్‌లను ప్రశంసిస్తూ ప్లకార్డులు పట్టుకుని ఎన్‌టీఆర్ సర్కిల్ నుండి లకారం ట్యాంకు బండ్ వరకు అకాడమీ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. రోడ్డులోనే అత్యుత్తమ ఫలితాలలో ఒకే సంవత్సరం 120 మంది విద్యార్థులు దాకా ప్రభుత్వ ఎంబీబీఎస్ సీట్లు సాధిస్తున్న సంస్థ డాక్టర్ మెడికల్ అకాడమీ అని డాక్టర్స్‌డే సందర్భంగా సంస్థలలో కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్‌లు రాయల సతీష్‌బాబు, డా. భరణికుమార్‌లు విద్యార్థులకు వైద్యుల యొక్క బాధ్యత, ప్రాముఖ్యతను వివరించారు. సభలో అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.



# కేంద్రప్రభుత్వ పనితీరుపై ప్రజాభిప్రాయం సేకరిస్తున్న బీజేపీ నాయకులు

అశ్వాపురం,జులై01,(ప్రభాతవార్త):



భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్ (నా బూత్ శక్తివంతమైనది)కార్యక్రమాన్ని శనివారం మండలకమిటి ఆధ్వర్యంలో కొమ్ముగూడెం, చవిటిగూడెం, తుర్రంవారిగూడెంలో బూత్ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ నుండి అడబాల శివ హాజరై బూత్‌లలో పార్టీ పటిష్టత, బూత్‌లలో జరిగే కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలపట్ల ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు ముస్కు శ్రీనివాసరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి భుక్యా సీతారామ్ నాయక్, మహబూబాబాద్ పార్లమెంటరీ విస్తారక్ శ్రీనివాసాచారి, మండల అధ్యక్షులు తాటిపాముల ఐలయ్య, మండల కార్యదర్శి కోలా భాస్కర్, ఉపాధ్యక్షులు బండ్ల నాగేశ్వరరావు, భూక్యా రమేష్, జిన్నక వెంకటరమణ, మురికిపూడి భూమిక, తాటి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

మణుగూరు, (ప్రభాతవార్త), జులై 01:



మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పోరేషన్ ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం రూ.5వేల కోట్ల నిధులు కేటాయించాలని కోరుతూ మణుగూరు మండల మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం పోస్టు కార్డును రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పంపారు. ఈ పోస్టు కార్డులను స్థానిక పోస్టాఫీసు నందు పోస్ట్ మాస్టర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు వన్నం కృష్ణమోహన్, గాండ్ల సురేష్, సీతారాములు, చందు, ముత్తయ్య, శ్రీనివాస్, రాంచందర్, నాగేశ్వరరావు, శ్రీను, దుర్గారావు, వెంకటేశ్వర్లు, వెంకన్న, రంజిత్, సురేందర్, చరణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మణుగూరు ఏరియా బొగ్గు ఉత్పత్తి 118 శాతం నమోదు

**-మణుగూరు ఏరియా జీఎం దుర్గం రాంచందర్**



మణుగూరు, (ప్రభాతవార్త), జులై 1: సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో గడిచిన మాసానికి సంస్థ నిర్దేశించి బొగ్గు లక్ష్యం 9,98,500 లక్షల టన్నులకు గాను 11,79.325లక్షల టన్నులు సాధించామని ఏరియాలో 118 శాతం బొగ్గు ఉత్పత్తి నమోదైనట్లు జీఎం దుర్గం రాంచందర్ తెలిపారు. ఆయన శనివారం స్థానిక జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాల్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమిష్టి కృషితోనే సంస్థ నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సాధించామని, రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిపైనే ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. గడిచిన మాసంలో 12,00,352 లక్షల టన్నులు బొగ్గు రవాణ చేయడం జరిగిందన్నారు. ఇందులో రైలు ద్వారా 6,73,979 లక్షలు, రోడ్డు మార్గం ద్వారా 4,72,714 లక్షలు, రోప్ వే ద్వారా 53.659 వేలు కోల్ ట్రాన్స్‌పోర్టు జరిగిందన్నారు. అదే విధంగా ఓబీ బర్డెన్ 13.00లక్షల క్యూబిక్ మీటర్ల లక్ష్యానికి గాను 12.63 లక్షల క్యూబిక్ మీటర్లు వెలికితీయడం జరిగిందన్నారు. హరితహారంలో భాగంగా మణుగూరు ఏరియాలో 130 హెక్టార్లలో 1.60వేల మొక్కలు నాటనున్నట్లు ఏరియాలోని నర్సరీల్లో 9 లక్షల మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. 11వ వేతన ఒప్పందం ప్రకారం పెరిగిన వేతనాలు ఈ నెల ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏజీఎంలు జి. నాగేశ్వరరావు, డి.వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజనీర్ నర్సిరెడ్డి, డీజీఎంలు సలగల రమేష్, అనురాధ, డివైసీఎంవో మేరీకుమారి, పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, శ్రీనివాస్, సెక్యూరిటీ అధికారి షబ్బీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు భారీ షాక్..

**- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్ సహా పలువురు బీఆర్ఎస్ రాజీనామా**

**- కారు పార్టీ నుంచి చేతి గుర్తు వైపు పయనం**



ఇల్లెందు, (ప్రభాతవార్త): భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)కు ఇల్లెందు నియోజకవర్గంలో భారీ షాక్ తగిలింది. ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ చైర్మన్‌కోరం కనకయ్యతో సహ నియోజకవర్గ వ్యాప్తంగా పలువురు నాయకులు శనివారం బీఆర్ఎస్‌కు రాజీనామా చేశారు. ఈ విషయాన్ని ఇల్లెందులోని తన క్యాంపు కార్యాలయంలోతన అనుచర వర్గంతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా యాన మాట్లాడుతూ బీఆర్ఎస్‌లో ప్రస్తుతం సీనియర్లకు గౌరవప్రదమైనమర్యాదలు లేవని, కొత్త, పాత కలువుకు పోయే పరిస్థితి లేదని ప్రజా సమస్యలపైగొంతెత్తే నాయకులను అణగదొక్కే దోరణి దాపరించిందన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు భద్రాచలం, పినపాక నియోజకవర్గాల్లోని ముంపు ప్రాంత ప్రజలకు రాష్ట్రముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన సహాయం నేటికి అందని ద్రాక్షగా మారిందన్నారు. సీతారామ ప్రాజెక్టు శంకుస్థాపన ఇల్లెందు నియోజకవర్గంలో చేసినప్పటికీ నీటిని మాత్రంపక్క నియోజకవర్గాలు దోచుకు పోతున్నాయని విమర్శించారు. అడిగే దిక్కు, మొక్కులేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తిగా ఆదివాసీలు నివసించే జిల్లాలో నిత్యం ఖ పుణ్యక్షేత్రమైన భద్రాద్రి రామయ్యని కూడా ముఖ్యమంత్రి కేసీఆర్ చిన్న చూపు చూపు చూడటం బాధాకర మన్నారు. ఈనెల 2న ఖమ్మంలో జరిగే తెలంగాణ జనగర్జన సభలో రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి సమక్షంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో పాటు తామంతా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వెల్లడించారు. కనకయ్యతో పాటు రాజీనామా చేసిన వారిలో గార్ల మండల జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీ, 56 మందిసర్పంచులు, 26 మంది ఎంపీటీసీలు, 10 మంది ఉపసర్పంచులు, 50 మంది వార్డుసభ్యులతో పాటు పలువురు నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు వెల్లడించారు.

# అధ్యక్షుడిగా రేవంత్ ఉండడం ఆ పార్టీ చేసుకున్న దౌర్భాగ్యం

## -ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్



ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ తాతా మధుసూదన్ అధ్యక్షతన వీడియో సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ నేతలపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ సీఎల్పి సభ్యుడు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలపై తీవ్రస్థాయిలో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మరియు ఎమ్మెల్సీ, తాతా మధుసూదన్ నిప్పులు చెరిగారు. స్కాముల పార్టీగా వర్ణించిన రేవంత్‌రెడ్డి ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉండడం ఆ పార్టీ చేసుకున్న దౌర్భాగ్యం అని, మధిర నియోజకర్గ ఎన్నికల్లో తనను ఓడించేందుకు గతంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఏ ముఖంలో పెట్టుకొని తిరుగుతున్నాడని ప్రశ్నించిన భట్టి విక్రమార్క ప్రస్తుతం ఏ మొహం పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ గుత్తేదారుడైన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని చేర్చుకుంటున్నారో చెప్పాలని అన్నారు. అధికార పార్టీ కక్ష సాధింపులు చేస్తుందంటూ ఆరోపణలు చేస్తున్న శ్రీనివాస్‌రెడ్డి రోజురోజుకు మరింత దిగజారుతున్నాడని, భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని ఖమ్మం జిల్లా ప్రజలు చిత్తుచిత్తుగా ఓడిస్తారన్నారు. మొదటిగా గతంలో కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలను మీడియా సమావేశంలో ప్రదర్శించి, శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ చేరికపై అమితానందం వ్యక్తం చేస్తున్న మధిర నియోజకవర్గ శాసనసభ్యుడు సీఎల్పి నేత భట్టి విక్రమార్క గతంలో పొంగులేటిని ఉద్దేశించి మాట్లాడిన ఆరోపణలను ప్రదర్శించారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తున్న పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి గతంలో ఏ ముఖ్యమంత్రి కేసీఆర్‌ని ఆకాశాన్ని ఎత్తుతూ మాట్లాడిన విషయాన్ని మీడియా ప్రతినిధులకు గుర్తు చేస్తూ వీడియెను ప్రదర్శించారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రుల చేసిన అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కొనసాగుతున్నారని, బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏకమై పోడు పట్టాల పంపిణీనిపై అవాకులు చవాకులు పేలారు. రాష్ట్ర వ్యాప్తంగా పోడు పట్టాల ప్రతిపక్ష నాయకులకు కనిపిస్తుందో లేదో చెప్పాలి? అని, పోడు రైతుల తరపు, జిల్లా ప్రజల తరనపున, జిల్లా పార్టీ తరపున ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని తెలుసుకునేందుకు వస్తున్నారేమో అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ ప్రభావం లేదని, జిల్లా ప్రజల అభివృద్ధి, సంక్షేమం వైపే ఉన్నారని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 10 స్థానాలు గెలవడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వర్లు, జిల్లా యువజన అధ్యక్షుడు చింత నిప్పు కృష్ణ చైతన్య, నగర బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పడాల నాగరాజు, రూరల్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణు, కార్పొరేటర్ కమ్మరపు మురళి, తెలంగాణ ఉద్యమకారులు ఉప్పల వెంకటరమణ, పగడాల నరేందర్, కోడిరెక్క ఉమా శంకర్, ఎస్‌డీ బుర్హాన్ తదితరులు పాల్గొన్నారు.

# టీ-డయాగ్నోస్టిక్స్‌లో ఇకపై 134 టెస్టులు అందుబాటులో ఉండనున్నాయి

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

డయాగ్నోస్టిక్స్‌లో ఇప్పటివరకు 57 టెస్టులు అందుబాటులో ఇకపై 134 టెస్టులు అందుబాటులో ఉండనున్నాయని, కొత్తగా 8 జిల్లాలో పాథాలజీ, 16 జిల్లాలో రేడియాలజీ హబ్‌లు ఏర్పాటు చేస్తుండగా వాటిని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు శనివారం ప్రారంబించారు. టీ-డయాగ్నోస్టిక్స్‌లో కొత్తగా అందుబాటులోకి వస్తున్న టెస్టుల్లో ప్రైవేటు ల్యాబుల్లో రూ.500 నుంచి రూ.10వేల వరకు ఖర్చయ్యే టెస్టులు కూడా ఉన్నాయని, ఇక నుంచి ఆ టెస్టులు ఉచితంగా చేస్తున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ వెల్లడించింది. మెమోగ్రామ్ ఆపరేటర్‌గా మహిళాను నియమించడం, సీజనల్ డిపీస్ మీద ప్రత్యేక దృష్టి సాధించాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 134 పరీక్షల ఉచితంగా ప్రజలకు అందించాలని, సహ ఉద్దేశంతో రక్తం, మూత్ర పరీక్షలు, ఎక్రే



అల్ట్రాసౌండ్ ఈసీజీ టు డికో మేమోగ్రాములతో పాటు ఇతర రకాల టెస్టులను తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని వచ్చింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు వీడియో కాన్ఫరెన్స్‌ను ప్రభుత్వ ఆసుపత్రి డయాగ్నిక్ సెంటర్‌లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ.. పేద ప్రజల ఆరోగ్యం కొరకు 134 టెస్టులను అందుబాటులోకి తెచ్చినందుకు అభినందిస్తూ ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సీఎం కేసీఆర్‌కి కృతజ్ఞతలు తెలిపారు. మన రాష్ట్ర రవాణా వాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నాయకత్వంలో ప్రభుత్వ ఆసుపత్రులకు రాష్ట్రంలోనే మొదటి స్థానం తీసుకురావడం జరిగిందని అన్నారు. ఎంఆర్ఐ, సిటి స్కాన్ కావాలని, అదనంగా 500 పడకలను ఏర్పాటు చేయాలని, విసిలో కోరారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ విజయ్‌కుమార్, ప్రభుత్వ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు, సూపర్డెంట్ బి.వెంకటేశ్వర్లు, ఆర్ఎంఓ శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ బిజి క్లెమెంట్, డాక్టర్లు, ల్యాబ్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం రెడియాలజీ ల్యాబ్లు ప్రారంభించి జాతీయ డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.

# గ్రూప్ 4 పరీక్షలను ఆకస్మిక తనిఖీ చేసిన మున్సిపల్ కమీషనర్



ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :

శనివారం జరిగిన గ్రూప్ ఫోర్ ఎగ్జామ్స్ సెంటర్‌లలో మున్సిపల్ కమీషనర్ ఆకస్మిత తనిఖీ చేశారు. పరీక్షలు జరగుతున్న బేబీ మూన్ స్కూల్, నారాయణ స్కూల్, చైతన్య స్కూల్, ఖమ్మం పబ్లిక్ స్కూల్, ఎస్ఆర్‌డీజీ స్కూల్, డీఆర్ఎస్. భాష్కం స్కూల్, న్యూ విజన్ స్కూల్, వివేకానంద స్కూల్, విన్ఫీల్డ్ స్కూల్ ఎగ్జామ్స్ సెంటర్‌లను తనిఖీ చేశారు. అక్కడ ఉన్నటువంటి వసతులను, అభ్యర్థులను ఎలా కూర్చోబెడుతున్నారు .. సీటింగ్ ఫశ్రీసిలిటీ ఎలా ఇచ్చారు అనేది పరిశీలించడం జరిగింది. అలాగే ప్రతి ఒక్కరిని చెక్ చేసిన తరువాత లోపలికి అనుమ తించాల్సిందిగా అక్కడ పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఎగ్జామ్స్ రాసే అభ్య ర్థులు, ఇన్విజిలేటర్స్ సంబంధిత సిబ్బంది ఎవరైనా మొబైల్ ఫోన్స్ ఎలక్ట్రానిక్ వస్తువులు లోపలికి తీసుకురావద్దని సూచించారు. ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా చెక్ చేసిన తరువాతే పరీక్షా హాల్‌లోకి అనుమతించాలని ఆదేశించారు.




# షిర్డిసాయిబాబా మందరింలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ఖమ్మం నగరంలోని గాంధీచౌక్ శ్రీవరప్రదాత షిర్డిసాయి బాబా మందరిం 13వ వార్షికోత్సవ గురుపౌర్ణమి వేడుకలలో భాగంగా శని త్రయోదశిని పురస్కరించుకొని శనివారం సాయినాధునికి తేనె, నెయ్యితో అభిషేకం, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటశ్వర స్వామి కళ్యాణాన్ని జరిపించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తిలకించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వర్లు దంపతులు, కార్యదర్శి అర్వపల్లి నిరంజన్ దంపతులు, కోశాధికారి కురువెళ్ల జగన్మోహన్రావు పంపతులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



గ్రూప్ 4 ప్రిలిమ్స్ పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్.వారియర్ పరిశీలించారు. ఖమ్మం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని 163 పరీక్ష కేంద్రాలలో జరుగుతున్న గ్రూప్ 4 పరీక్షల నేపధ్యంలో అయా పరీక్షా కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తు పరిశీలించేందుకు శనివారం నగరంలోని రిక్కబజార్ స్కూల్, ఎస్ఆర్‌బిజీఎన్ఆర్ కాలేజ్ పరీక్ష కేంద్రాలను సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి తగిన సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలీస్ అధికారులు పోలీస్ పెట్రోలింగ్, బందోబస్తుతో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

# డాక్టర్స్ డే సందర్భంగా ఉచిత రక్తదాన శిభిరం

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :

పంపింగ్ వెల్ రోడ్డు నందు ఉచిత రక్త శిభిరాన్ని వల్లెపు ఉపేందర్ (లక్కీ సౌండ్స్) ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేశారు. ఈ శిభిరానికి ముఖ్యఅతిధిగా డా.కూరపాటి ప్రదీప్‌కుమార్ (యువం ఫౌండేషన్) హాజరయ్యారు. డాక్టర్స్ డే పురస్కరించుకుని తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కొరకు ఈ బ్లడ్ క్యాంను నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వల్లెపు రమేష్, వేముల భిక్షం, యామిని మహేష్, అన్వేష్, సాత్విక్, పవన్, అనిరుద్, తదితరులు పాల్గొన్నారు. కాగా ఈ శిభిరంలో సుమారు 150 మంది రక్తదానం చేశారని అన్నారు.






# వైద్య వృత్తి మహోన్నతమైంది

**-మణుగూరు ఏరియా డాక్టర్స్ డే వేడుకల్లో జీఎం దుర్గం రామచందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 01:*



వైద్య వృత్తి ఎంతో మహోన్నతమైందని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ సింగరేని ఆసుపత్రి నందు అంతర్జాతీయ డాక్టర్స్ డే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. డాక్టర్స్ కనిపించే దేవుళ్లని ప్రాణాలు కాపాడేందుకు అహర్నిషలు శ్రమిస్తారని ఆయన అన్నారు. అనంతరం సీనియర్ డాక్టర్ మెడికల్ సూపరింటెండెంట్ శేషగిరిరావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు జి.నాగేశ్వరరావు, డి.వెంకటేశ్వర్లు, ఎం.నర్సి రెడ్డి, సలగల రమేష్, డీవైసీఎంవో డాక్టర్ మేరీకుమారి తదితరులు పాల్గొన్నారు.

# లలిత్‌కుమార్‌కు ఘన సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 01:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్ బదిలీపై కొత్తగూడెం కార్పోరేట్‌కు ఎస్వోటూ డైరెక్టర్(ఆపరేషన్) వెళ్తున్న సందర్భంగా శనివారం స్థానిక జీఎం కార్యాలయంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. తొలుత ఏరియా జీఎం, అధికారులు శాలువా, పూలమాలలతో సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఈ సమావేశంలో ఏరియా అధికారులు డి.వెంకటేశ్వర్లు, ఎం.నర్సి రెడ్డి, సలగల రమేష్, కె.వెంకట్రావ్, అనురాధ, శ్రీనివాసమూర్తి, అబ్దుల్‌షబ్బీరుద్దీన్, జె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సహకార వారోత్సవాలు

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 01:*

అంతర్జాతీయ సహకార వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు శనివారం మణుగూరు పీఏసీఎస్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు దొండేటి రాంమోహ్మన్‌రావు, బీఆర్‌ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, మట్టపల్లి సాగర్‌యాదవ్, సీతారాములు, రాంబాబు, సతీష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అహర్నిషలు శ్రమించాలి

**-పినపాక నియోజకవర్గ బీఆర్‌ఎస్ సోషల్ మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్ రేగా**

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 01:*

ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, పార్టీ గెలుపే లక్ష్యంగా సోషల్ మీడియా వారియర్స్ అహర్నిషలు శ్రమించాలని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్‌ఎస్ పార్టీ సోషల్ మీడియా పినపాక నియోజకవర్గ స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బీఆర్‌ఎస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ పార్టీని మరింత అభివృద్ధి చేసేందుకు సైనికుల్లా కష్టపడాలని, కష్టపడి పని చేసే వారికి మాత్రమే సముచిత స్థానం ఉంటుందని, వారికి పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుందన్నారు. ఫేస్‌బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్ వేదికగా ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ఈ సమావేశంలో అన్ని మండలాల సోషల్ మీడియా అధ్యక్షులు వారియర్స్ తదితరులు పాల్గొన్నారు.




# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్‌కు సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 01:*



లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు వారి ఆధ్వర్యంలో శనివారం డాక్టర్స్ డే సందర్భంగా 14 మంది డాక్టర్స్‌ను ఘనంగా సన్మానించారు. మణుగూరు పట్టణంలోని శివలింగాపురం పీహెచ్‌సీ నందు డాక్టర్స్ సన్మానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మణుగూరులోని ప్రముఖ వైద్యులు డాక్టర్ గాజుల కోటేశ్వరరావు, డాక్టర్ జయశ్రీ, డాక్టర్ శశిధర్, డాక్టర్ బాలకృష్ణ, బుడగం రామకృష్ణ, డాక్టర్ వి.వీరశేఖర్, డాక్టర్ సమ్మయ్య, డాక్టర్ మధుసూదన్‌రావులతోపాటు, ప్రభుత్వ డాక్టర్లు డాక్టర్ శివకుమార్, డాక్టర్ నిశాంత్, డాక్టర్ దుర్గానరేష్, డాక్టర్ అనీషా, డాక్టర్ అనూషలను, పారామెడికల్ స్టాప్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మణుగూరు చార్టర్డ్ ప్రసిడెంట్ పిల్లారిశెట్టి హరిబాబు, ప్రసిడెంట్ గాజుల పూర్ణచందర్‌రావు, ట్రెజరర్ అడబాల నాగేశ్వరరావు, లయన్స్ క్లబ్ సభ్యులు గాజుల రమేష్‌కుమార్, బేతంచర్ల వెంకటేశ్వరరావు, ముత్తంశెట్టి నాగేశ్వరరావు, మంచన వెంకటేశ్వరరావు, గంటా రాధ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో పఠనోత్సవాన్ని పకడ్బందిగా అమలుపరచాలి

*కరకగూడెం,ప్రభాతవార్త:*

జిల్లాలోని అన్ని పాఠశాలల్లో జూలై 31వ తేదీ వరకు పఠనోత్సవాన్ని పకడ్బందిగా అమలుపరచాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అకడమిక్ మానిటరింగ్ అధికారి ఏ నాగరాజుశేఖర్ తెలిపారు.శనివారం కరకగూడెం మండలంలోని భట్టుపల్లి,కరకగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతో పాటు కేజీబీవీ పాఠశాలను సందర్శించి విద్యార్థుల పఠనా సామర్థ్యాన్ని పరిశీలించారు.ఉన్నత పాఠశాలలకు అందజేసిన లైబ్రరీ పుస్తకాలను సమర్థవంతంగా వినిపిస్తూ పిల్లలను ధారాళంగా చదివేటట్లుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.పాఠశాలల్లో విద్యార్థులకు యునిఫామ్‌లు అందచేయకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారానికల్లా యూనిఫామ్‌లు అందజేసి ఆ ఫోటోలని డీఈవోకు పంపాలని, ఆయా ప్రధానోపాధ్యాయులకు సూచించారు. నూతనంగా విడుదల చేసిన మధ్యాహ్న భోజన మెనును తప్పనిసరిగా పాఠశాలల్లో పాటించాలని కోరారు..కేజీబీవీ పాఠశాలను సందర్శించి అక్కడ భౌతిక శాస్త్రం ఉపాధ్యాయుడు లేక పోవడంవల్ల వారికి భౌతిక శాస్త్రం పాఠాన్ని కూడా బోదించారు. జీసీడివో జే అన్నమణి పాల్గొన్నారు.



# మీసేవ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రేగా

*కరకగూడెం,ప్రభాతవార్త:*



కరకగూడెంమండల అనంతారం గ్రామంలో శనివారం రామటెంకి పూర్ణచంద్రశేఖర్‌కు చెందిన మీసేవ కేంద్రాన్ని ప్రభుత్వ విప్,పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదాయ,కుల ధ్రువీకరణ,పత్రాల కోసం అందోళన చెందవద్దని సూచించారు.దరఖాస్తు చేసుకున్న కొద్ది గంటల్లోనే అందించే విదంగా వీలుంటుందని తెలిపారు.

# లయన్స్‌క్లబ్ ఆఫ్ అశ్వాపురం ఆధ్వర్యంలో వైద్యులకు సన్మానం

*అశ్వాపురం,జులై01,ప్రభాతవార్త.*



జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా శనివారం లయన్స్‌క్లబ్ ఆఫ్ అశ్వాపురం ఆధ్వర్యంలో మండల ప్రాథమిక వైద్యులు లయన్ భారజల కర్మాగార వైద్యులు గాజుల కోటేశ్వరరావు,దంతవైద్యులు మనీష్ శ్రీవాస్తవను సన్మానించారు.ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు పి సర్వేశ్వరరావు మాట్లాడుతూ భారజల కర్మాగార ఉద్యోగులకు వారు అందిస్తున్న సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ ఎంజెఎఫ్ సుంకరి సురేందర్,సెక్రటరీ దేవేందర్,కోశాధికారి వీరభద్రం,మాజీ అధ్యక్షులు రత్నాకర్‌రావు, కిలారి కొండలరావు,కమటం నరేష్,పర్వత నరేష్,వర్మ రాజు ,రాథోడ్, సునీల్,సబ్జ శ్రీను,కొడారి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# బాలుడి వైద్యఖర్చులకు ముస్లిం మైనారిటి సంక్షేమసమితి ఆర్థికసాయం

*అశ్వాపురం,జులై01,ప్రభాతవార్త.*

మణుగూరు మండల గుట్టమల్లారంకు చెందిన తాజుద్దీన్ కుమారుడు కాలేయవ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ముస్లిం మైనారిటి సంక్షేమసమితి సభ్యులు బాలుడి వైద్యఖర్చులకు శనివారం ఐదువేల రూపాయల నగదును అందజేశారు.నగదు అందజేసినవారిలో ముస్లిం మైనారిటి సంక్షేమసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సయ్యద్ యాకూబ్ అలీ,మండల అధ్యక్షులు షేక్ సత్తార్,ఉపాధ్యక్షులు షేక్ అంజాద్,ఆర్గనైజి ంగ్ సెక్రటరీ షేక్ అబ్దుల్ అజీజ్ వున్నారు.

## నిత్యవసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూలై1, ప్రభాతవార్త

జిల్లాకేంద్రంలోని కూరగాయల మార్కెట్ ఎదురుగా కూరగాయాలతో జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నునావత్ రాధ ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిరుపేద ప్రజలపై నిత్యవసర సరుకుల ధరలు పెనుబారంగా మారాయన్నారు. తక్షణమే ధరలు తగ్గించి పెద ప్రజలను ఆదుకోవాలని లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడుతామని హెచ్చరించారు. ఆమె వెంట కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరి విజయలక్ష్మి, మండల అధ్యక్షురాలు బాతుక స్వర్ణలత, నాయకురాలు భూక్య విజయ తదితరులు ఉన్నారు.

## కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూలై1, ప్రభాతవార్త

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి గుగులోతు సుర్యప్రకాష్ డిమాండ్ చేశారు. శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజురియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలన్నారు. కేజి టు పిజి ఉచిత విద్యను అందించాలన్నారు. విద్యార్ధిసంఘాల నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని, రాష్ట్రంలో ఫీజుల పేరుతో పేద విద్యార్థుల వద్ద అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో బానోత్ సింహాద్రి, కడారి ప్రవీణ్, ఉమేష్, చందు, శ్రీకాంత్, నితిన్, చంటి, సుమన్ పాల్గొన్నారు.

## పేదవాడికి సెంటు భూమి పంచలేదు



కురవి, జూలై1, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం సిద్ధించి తొమ్మిది సంవత్సరాలు పూర్తి అయి దశాబ్ధి ఉత్సవాలు జరుపుకొని పేదవాడికి సెంటు భూమి కూడా పంచని అసమర్థ ప్రభుత్వంగా బిఆర్ఎస్ నిలిచిందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధి అన్నారు. శనివారం సర్వే నెంబర్188లో పేదలు వేసిన గుడిసెలను సందర్శించి మాట్లాడుతూ.. ఇండ్ల స్థలాల కోసం రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో జరుగుతున్న భూపోరాటానికి వేలాదిమంది ప్రజలు తరలిరావడానికి ప్రధాన కారణం రాష్ట్ర ప్రభుత్వం డబుల్‌బెడ్‌రూం ఇస్తానని చెప్పి ప్రజలను మోసం చేయడమే అన్నారు. దాంతో సెంటు జాగ కోసం పేద ప్రజలందరు ఎర్రజెండా ఆధ్వర్యంలో భూపోరాటాలు కొనసాగిస్తున్నారన్నారు. ఇప్పటికైనా స్పందించి పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు అందజేయాలన్నారు. అధికార బలంతో భూపోరాటాలు అణిచివేస్తామని, అహంకారపూరిత విదానాన్ని విడనాడి పేదల పట్ల చిత్తశుద్దిని చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి, పొగుల శ్రీనివాస్‌గౌడ్, కర్ణం రాజన్న, బుర్ర సమ్మయ్య, కన్నె వెంకన్న, తురక రమేష్, బుడమ వెంకన్న, దూదికట్ల సారయ్య, దొంతు రామ్మూర్తి, కొమరయ్య, సత్యం, ఉప్పలయ్య, కృష్ణ, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు గ్రామకమిటీ ఎన్నిక



కురవి, జూలై1, ప్రభాతవార్త

మండలంలోని గుండ్రాతిమడుగు కులసంఘం కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం మండల అధ్యక్షుడు మద్దెల రమేష్‌పటేల్ తెలిపారు. సంఘం గ్రామ అధ్యక్షునిగా పత్తి వెంకన్న, ఉపాధ్యక్షులుగా మిరియాల రాంబాబుపటేల్, కార్యదర్శిగా గాండ్ల వినయ్‌పటేల్, కోశాధికారిగా వెలిమిశెట్టి నర్సయ్యపటేల్, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు.

## రైతు అభ్యున్నతియే లక్ష్యంగా సహకార సంస్థలు

గార్ల, జులై1 ప్రభాతవార్త:



పంట కాలంతో పాటు రైతుల అవసరాలకు సహకరిస్తు రైతు అభ్యున్నతియే లక్ష్యంగా సహకార సంస్థలు ఎంతగానో కృషి చేస్తున్నాయని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పిఏసిఎస్) చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక సొసైటి కార్యాలయ ఆవరణంలో సహకార ధినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ వైస్‌చైర్మన్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్, సొసైటి డైరక్టర్లతో కలిసి సహకార జెండాను ఆవిష్కరించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు పంటలకు కావాల్సిన రుణాలను అందిస్తు పంటలను పండించుటకు చేయూత నందిస్తుందన్నారు. పంటకాలంలో సబ్సిడీలపై నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, చేతికందిన పంట తడిసిపోకుండా ధాన్యంను పట్టాలు అందిస్తుందన్నారు. చేతికందిన పంటకు ప్రభుత్వం గిట్టుబాటు ధర ప్రకటించి ధాన్యం కొనుగోలు చేపట్టి సొమ్మును బ్యాంకుఖాతాలో జమచేయడం, వేసేపంటలపై సూచనలు, తీసుకోవాల్సిన జాత్రగత్తలు, పలు అంశాలపై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పిస్తు రైతాంగానికి కొండంత అండగా సహకార సంస్థలు నిలుస్తున్నాయని కొనియాడారు. సహకార సంస్థలు మెరుగైన ప్రపంచాన్ని నిర్మిస్తాయని, రైతు సక్రమంగా సద్వినియోగం చేసుకొని అభివృద్దిని సాధించాలని కోరారు. ఈకార్యక్రమంలో సొసైటి ఉపాధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, సంఘం డైరక్టర్లు పసుపులేటి వెంకటేశ్వర్లు, నాదేళ్ళ రామారావు, ఆడెపు వెంకటేశ్వర్లు, రైతులు గుండా వెంకట రెడ్డి, యలమకంటి వెంకన్న, నరెడ్ల సోమయ్య, సిఈఓ సింగు వెంకటేశ్వర్లు, సిబ్బంది, తదితరులున్నారు.

## వైద్యుడు ప్రత్యక్షదైవంతో సమానం



గార్ల, జులై1 ప్రభాతవార్త:

మనిషిజీవిగా ప్రాణంపోసి భూమిమీదికి పంపించే వాడు కనబడని పైదేవుడైతే అత్యవసర ప్రాణాపాయ స్థితిలో వైద్యం అందించి పునర్‌జన్మనందించే ప్రత్యక్ష దైవంగా వైద్యులు సమాజంలో కొనియాడబడుతున్నారని మండల లయన్స్ క్లబ్ అద్యక్షులు తునిగర్ విజయ్ సూచించారు. అంతర్జాతీయ వైద్యుల ధినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మండల లయన్స్‌క్లబ్ ఆద్వర్యంలో అంతర్జాతీయ వైద్యుల ధినోత్సవాన్ని వైద్యులు, వైద్యసిబ్బందితో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈసందర్బంగా కేక్ కట్ చేసి వైద్యులకు, వైద్యసిబ్బందికి శుభాకాంక్షలు తెలిపి, ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్, బిస్కెట్, లను పంపిణి చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం వైద్యులను, వైద్యసిబ్బందిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి గౌరవించారు. ప్రవేటు ఆసుపత్రిలో వేలరూపాయలు ఖర్చుపెట్టుకోకుండా ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా వైద్యులు అందిస్తున్న మెరుగైన వైద్యసేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సెక్రటరీ రావూక విమల్‌కుమార్‌జైన్, గౌరవఅద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, సభ్యులు సుధాకర్, ఆసుపత్రి సూరిండింట్ వైద్యలు డాక్టర్ టి.రాజేష్, వైద్యులు డాక్టర్ రమేష్, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ సూర్యకుమారి, డాక్టర్ వినిల్‌రెడ్డి, డాక్టర్ అర్జున్, డాక్టర్ హనుమంతరావు, వైద్యసిబ్బంది, తదితరులున్నారు.




## ప్రెస్‌క్లబ్ నూతన కమిటి ఎన్నిక

గుండాల, జులై 1 ప్రభాతవార్త :



మండలంలో ప్రెస్‌క్లబ్ నూతన కమిటి ఎన్నిక శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రెస్‌క్లబ్ నూతన మండల అధ్యక్షుడిగా కోడూరి పాపయ్యాచారి, కార్యదర్శిగా మార్త రామకృష్ణలను మండల కమిటి సభ్యులు ఎన్నుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలో అధికార్లు, ప్రజాప్రతినిధులు, కులసంఘాలు, ప్రజలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యక్రమాలకు సకాలంలో సమాచారం అందించాలని కోరారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సైతం తమ దృష్టికి తీసుకురావాలని ఫోన్ నెంబర్లుకు 9010753813, 9063621272 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తవిడిశెట్టి నాగరాజు, యాసారపు తిరుపతి, జాడి రాజు, యాసారపు యాకయ్య, మాచర్ల రంజిత్, మహమ్మద్ యాకూబ్, పెండెకట్ల సత్యం, గడ్డం నారాయణ, రాచకొండ సంతోష్, బత్తిని సారంగపాణి, వూకె రామకృష్ణ, మాచర్ల వంశీ పాల్గొన్నారు.

## వైద్యాధికారికి ఘనసన్మానం



గుండాల, జులై 1 ప్రభాతవార్త :

డాక్టర్స్‌డేను పునస్కరించుకొని స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి మనీశ్‌రెడ్డిని శనివారం ఉప సర్పంచ్ మానాల ఉపేందర్, సిబ్బంది ఘణంగా సత్కరించారు. కేక్ కట్‌చేసిన అనంతరం వైద్యాధికారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గుండాల ఉప సర్పంచ్ మానాల ఉపేందర్ మాట్లాడుతూ ఈ మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో వైద్యాధికారి ఉత్తమ సేవలందిస్తూ అందరి మన్నలను పొందడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఇటీవల కాలంలో నియోజకవర్గంలో ఉత్తమ డాక్టర్‌గా ప్రభుత్వం నుండి గుర్తింపు పొందడం అభినందనీయమన్నారు. డాక్టర్ సేవలు ఎప్పటికీ మరువలేమని తన తోటి సిబ్బందితో కలిసి గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి ప్రజలకు ఆరోగ్యంపట్ల పలు సలహాలు, సూచనలు ఇస్తున్నారని కొనియాడారు. భవిష్యత్‌లో ప్రజలకు ఉత్తమ సేవలందించి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందాలని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసరావు, పద్మ, అరుణ, భునేశ్వరి, మంగవేణి, స్వప్న, మాధవి, రాఘవులు అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## పీవైఎల్ మహాసభలు జయప్రదం చేయాలని ర్యాలీ



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :

ఇల్లెందు పట్టణంలో ఈనెల 4,5 తేదీల్లో నిర్వహించే పీవైఎల్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం ఇల్లెందు పట్టణంలో పీవైఎల్ ఆధ్వర్యంలోమోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర 8వ మహాసభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు, యాకన్న, సారంగపాణి, నరసింహారావు, సైదయ్య, ఉపేందర్, శ్రీను, వంశీ, సురేష్, వెంకటేశ్వర్లు, కృష్ణ, చిన్నస్వామి, లింగన్న పాల్గొన్నారు.


## ఘనంగా గోరింటాకు పండుగ



*హుజూర్‌నగర్‌రూరల్ జూలై 1 ప్రభాతవార్త*

ఆషాఢమాసం వచ్చిందంటే ప్రతి మహిళ తన చేతుల నిండా ప్రకృతి వనమూలికలతో తయారు చేయబడిన గోరింటాకును అందంగా తన చేతులకు అలంక రిం చు కునే మాసం ఆషాఢవ ాసం. మండలంలోని గోపాలప ురంలో విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలంతా చేరి సాంప్రదా యబద్ధంగా గోరింటాకు కోసుకొని పాత్రంతో రుబ్బుకొని సాంప్రదాయం ప్రకారం చిన్న పెద్ద అందరు ఒకచోట కూర్చుని ఒకరికొకరు గోరింటాకు పెట్టుకొని తర్వాత ఎర్రగా పండిన అందమైన తమ చేతులను చూసుకొని మురిసిపోయారు. ఈ సందర్భంగా విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు లీలావతి చీకూరి మాట్లాడుతూ గోరింటాకు పండుగను కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆషాఢమాసంలో ఒకరోజు మెహందీ డేగా మహిళలు సంతోషంగా నిర్వహించే ఈ పండుగను ప్రక టించాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఔషధాలతో కూడిన ఆకు గోరింటాకు కాబట్టి స్త్రీ, పురుషులు ఎవరైనా పెట్టుకోవచ్చన్నారు. ఊరు, వాడ అందరు కలిసి పండగను జరుపుకోవాలని మన ఆరోగ్యం మన చేతిలోనే ఉందన్నారు. ఈ కార్య క్రమంలో దొంతగాని విజయ, శిరీష, రమాదేవి, గిరిజ, సంధ్య, శ్రీలక్ష్మి, అంజమ్మ, నాగమణి, కరుణ, రామాంజమ్మ, విమల, నవ్య తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయాలి



*నడిగూడెం జూలై 1 ప్రభాతవార్త*

స్థానిక బిజెపి కార్యాలయంలో శనివారం శక్తికే ంద్ర ఇంఛార్జ్ బూత్ అధ్ యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్పకాలిక్ విస్తారక్ పవన్‌కుమార్ మాట్లాడుతూ కే ంద్ర ప్రభుత్వ పథకాలను గ్రామాలలో విస్తృతంగా ప్రచా రం చేయాలన్నారు. బూత్ అధ్యక్షులకు పలు సూచనలిచ్చా ్చరు. మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్ కార ్యక్రమాలు, మ ండల, బూత్ స్థాయిల్లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మేకలనాగరాజు, రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య, జిల్లా కార్యవర్గసభ్యులు పరబ్రహ్మాచారి, ఉపాధ్యక్షుడు షేక్ లతీఫ్, మహిళ మోర్చ అధ్యక్షురాలు బండారు శోభారాణి, నాయకులు గోపి, కొండయ్య, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాలలో ఇంటింటి ప్రచారం

*నడిగూడెం జూలై 1 ప్రభాతవార్త*

డబల్ బెడ్‌రూం, ఇండ్ల స్థలాలు ఇవా ్వలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో శనివారం మండలంలోని వేణుగోపాలపురం, కర్విరాల, కేశవాపురం గ్రామాలలో ఇంటింటి సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కార్యదర్శి బెల్ ్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ గృహలక్ష్మి పథకం అమలు చేయాలని, డబల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని ఈనెల 3న ప్రజా సంఘాల పోరాటవేదిక ఆధ్వర్యంలో నిర్వహించే

## భారీగా తగ్గిన పామాయిల్ ధర

### టన్ను పామాయిల్ ధర రూ.12,623లు



*అశ్వారావుపేట అర్బన్, జూలై 1 ప్రభాతవార్త:*

టన్ను పామాయిల్ ధర మరోమారు భారీగా తగ్గడంతో పామాయిల్ రైతులు ఆందోళన చెందుతున్నారు. జూలై నెలకు గాను టన్ను పామాయిల్ ధర రూ.12,623లు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గత రెండు నెలల ధరలను పోల్చుకుంటే మే నెలకు గాను రూ.14,205లు, జూన్ నెలకు గాను రూ.13,346లు ఉండగా ప్రస్తుతం రూ.723లు తగ్గి రూ.12,623లు పలకడంతో రైతులు వరుసగా ధరలు తగ్గుతూ రావడంపై ఆందోళనకు గురి కావల్సి న పరిస్థితి ఏర్పడింది. టన్ను పామాయిల్ ధర స్థిరీకరణపై ప్రభుత్వం దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు.

## పంచాయతీ కార్మికుల పట్ల బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం

## సమస్యల సాధనకై నిరవధిక సమ్మెకు కార్మికులు




*అశ్వారావుపేట రూరల్, జూలై 1 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయకుండా, వేతనాలు పెంచకుండా నిర్లక్ష్యం చేస్తుందని వీటి సాధనకై ఈనెల 6వ తేదీ నుండి పంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మె చేపడుతున్నట్లు యూనియన్ జెఎసి జిల్లా నాయకులు ఎజె రమేష్ పేర్కొన్నారు. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో పాల్గన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న 50వేల మంది గ్రామ పంచాయతీ కార్మికుల కృషి ఫలితంగా దేశంలో గ్రామ పంచాయతీ రంగంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక అవార్డులు గెలుచుకుందని అటువంటి కార్మికులను పర్మినెంట్ చేయకుండా వేతనాలు పెంచకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. అంతే కాకుండా జీవోనెంబర్ 51 మల్టీపర్పస్ విధానం తీసుకువచ్చి కార్మికులను కట్టుబానిసలుగా మార్చారని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పంచాయతీ కార్మికులకు



వేతనాలు ఇవ్వాలని, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుడికి రూ.10లక్షలు పరిహారం ఇవ్వాలని, రిటైర్‌మెంట్ బెన్‌ఫిట్స్ కల్పించాలని కోరారు. అనంతరం పంచాయతీ కార్మికుల సంఘ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పిట్టల అర్జున్, మూల అప్పన్న, కె నర్సి ంహారావు, వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

*దమ్మపేట, జూలై 1 ప్రభాతవార్త:*

మండలంలోని పట్వారిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ దివాకర్ కేక్ కట్ చేశారు. డాక్టర్ బిసి రామ్ జయంతి మరియు వర్ధంతి సందర్భంగా ప్రతీ ఏడాది జూలై 1న డాక్టర్స్ డే జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. నిరంతరం ప్రజారోగ్య పరిరక్షణ కోసం పనిచేస్తున్న వారే వైద్యులని, మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా మనం పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది వెంకటేశ్వరావు, సత్యనారాయణ, బసీరుద్దీన్, ఆర్జ్యా, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## "జనగర్జన సభకు" తరలిరండి



*అన్నపురెడ్డిపల్లి, జూలై 01, ప్రభాతవార్త*

జూలై 2 వ తేదీన ఖమ్మం యస్.ఆర్ గార్డెన్ వెనుక నిర్వహించనున్న "జనగర్జన సభకు" మండలం నుండికాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని నియోజకవర్గ కో ఆర్డినేటర్ మాలెడ్డి రాంరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని అంకమ్మ తల్లి దేవాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలోఆయన మాట్లాడుతూ ఖమ్మంలో జరిగే జనగర్జన సభకు రాహుల్ గాంధీ వస్తున్నారని, ఖమ్మం అంటేనే కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని, అటువంటి కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికలలో వర్గాలకు అతీతంగా పని చేసి గెలిపించాలని కోరారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు సియల్పీ నేత భట్టి విక్రమార్క చేపట్టిన 1000 కిలోమీటర్ల పాదయాత్ర ముగింపుతో పాటు మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వేల మంది తన అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని వారిని స్వాగతిస్తూ ఈ సభను విజవంతం చేయాలన్నారు. అనంతరం మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు జన్మదినోత్స వం సందర్భంగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు స్వీట్లుపంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ములకలపల్లి జడ్పీటిసి సున్నం నాగమణి, జారే ఆదినారాయణ, స్థానిక నాయకులుపర్సా వెంకటేశ్వరరావు, భీముడు, రాంబాబు, చెరుకూరు రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యలు ఎక్కడా ఉండకూడదు.!

## అధికారులతో ఎమ్మెల్యే మెచ్చా



*దమ్మపేట, జూలై 1 ప్రభాతవార్త:*

గ్రామాల్లో ఎక్కడా త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని మిషన్ భగీరథ ఇరిగేషన్ అధికారులకు అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సూచించారు. శనివారం మిషన్ భగీరథ చీప్ ఇంజనీర్ శ్రీనివాస్, ఎస్‌సి సదాశివకుమార్‌లు మండల పరిధిలోని తాటి సుబ్బన్నగూడెంలో ఎమ్మెల్యే స్వగృహంలో మెచ్చాను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల తాను హైదరాబాద్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసి మంచినీటి సరఫరా కొన్ని ప్రాంతాలకు అందడం లేదని తెలపగా స్పందించిన ఆయన నిధులు మంజూరి చేశారని అన్నారు. ఈ మేరకు నియోజకవర్గంలో ఎక్కడా మంచినీటి సమస్య అనేది లేకుండా చూడాలని దానికి కావల్సి న చర్యలు తీసుకోవాలని, ఎక్కడా కూడా మంచినీరు సరిపోవడం లేదు అనే మాట రాకుండా పనులు చేపట్టాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇలు తదితరులు పాల్గొన్నారు.



## తెగిన విద్యుత్ వైరు -ఆగిపోయిన రైలు -ఇబ్బందులు పడ్డ విద్యార్థులు



*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 1*

సింగరేణి మండలం డోర్నకల్-కొత్తగూడెం రైల్వే మార్గంలో శనివారం రైల్వే విద్యుత లైన్‌కు సంబందించి విద్యుత్ వైరు తెగటంతో రైళ్ల





రాకపోకలు నిలిచిపోయాయి. గాంధీనగరం-కారేపల్లి రైల్వే స్టేషన్ మధ్యలో విద్యుత్ వైర్ తెగిపడటంతో గూడ్సు రైలు నిలిచిపోయింది. దీంతో కారేపల్లి రైల్వే స్టేషన్‌లో ప్రయాణీకులు నానా ఇబ్బందులు పడ్డారు. ఉదయం సమయంలో జరగడంతో అనేక మంది విద్యార్థులు గ్రూప్-4 పరీక్ష ఉండటం వల్ల కారేపల్లి బస్టాండ్‌కు చేరుకున్నారు. ఆ సమయంలో వాహనాలు లేకపోవడం విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేసారు. పరీక్ష సమయంకు వారు పరీక్షా కేంద్రాలకు వెళ్లే క్రమంలో వాహనాల కోసం పడిగాపులు కాసారు. దీంతో కారేపల్లి రైల్వే స్టేషన్ వద్ద కొంత ఇబ్బందికర పరిస్తితి ఏర్పడింది. కాగా రైల్వే అధికారులు యుద్ధ ప్రాతిపదికపై తెగిన వైరును మరమ్మత్తులు పూర్తి చేసారు తెల్లవారుఝూమున 4.30 గంటల నుండి కారేపల్లి రైల్వే స్టేషన్‌లో విద్యార్థులు అవస్తలు పడ్డారు. ఎట్టకేలకు కొంత సమయం తరువాత విద్యార్థులు ఖమ్మంకు బయల్దేరి వెళ్లారు.

## దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా : చైర్మన్



*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 1*

దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని సంత దేవాలయ చైర్మన్ అడ్డగోడ అయిలయ్య అన్నారు. కారేపల్లిలో శనివారం డైరక్టర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రదానంగా సంతకు ఆదాయం సమకూర్చేలా ప్రణాళికలను సిద్దం చేసినట్లు చెప్పారు. అదేవిధంగా దేవాలయ పరిసర ప్రాంతం చుట్టూ కాంపౌండ్ వాల్ ఏర్పాటుతో పాటు సంతకు వచ్చే ప్రజలకు, చిరువ్యాపారులకు మౌలిక సదుపాయాలు సమకూర్చేందుకు దేవాదాయశాఖతో మాట్లాడుతున్నపుడు చెప్పారు వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ సహకారంతో సంత అబివృద్ధి పనులకు నిదుల కేటాయింపు జరిగేలా ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. పాలకవర్గం సమన్వయంతో ప్రతి ఒక్కరు బాధ్యతా యుతంగా వ్యవహరిస్తూ ఆలయపనులను పరిశీలించాలని కోరారు ఈ కార్యక్రమంలో డైరక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు రైలు కారేపల్లిలో హాల్టింగ్

*కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 1*



సికింద్రాబాద్ -మణుగూరు సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు జూలై 5 నుండి కారేపల్లిలో నిలుపుదల చేసేందుకు రైల్వే అధికారులు ఉత్తర్వులను ఇచ్చారని సామాజిక కార్యకర్త ఇందుర్తి సురేందర్‌రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్-మణుగూరు మధ్య నడిచే సూపర్‌పాస్ట్ ఎక్స్‌ప్రెస్ గతంలో సికింద్రాబాద్ నుండి మణుగూరు వచ్చేప్పుడు కారేపల్లిలో హాల్టింగ్ ఇవ్వలేదు. దీంతో ప్రయాణీకులకు తిరిగి రావటానికి అవకాశం లేక ఇబ్బందులు పడ్డారు. ఈ విషయమై రైల్వే అధికారులకు చేసిన విజ్ఞప్తి మేరకు నిలుపుదలకు అవకాశం ఇచ్చినట్టు చెప్పారు. కారేపల్లి స్టేషన్‌లో టికెట్ రేడియేషన్ పెంచాలని ప్రయాణీకులు ఉపయోగించుకోవాలని కోరారు.

## వైరాలో ప్రశాంతంగా గ్రూప్4 పరీక్షలు



*వైరా,జులై01,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన గ్రూప్4 పరీక్షలు వైరాలో ప్రశాంతంగా ముగిశాయి. వైరా మున్సిపాలిటీలో 7 కేంద్రాలు, మండలంలో ఒకే కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 1848 అభ్యర్థులకు గాను 1469 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరు కాగా 379 మంది పరీక్షలకు గైర్హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బంది కలగకుండా గట్టి బందోబస్త్ ఏర్పాటు చేయగా పోలీసులు ప్రతి పరీక్షాకేంద్రం వదనద ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎవరిని చుట్టుప్రక్కల అనుమతించలేదు. దీంతో ప్రశాంతంగా పరీక్షలు ముగిశాయి.

## డాక్టర్లకు ఘన సన్మానం



*కామేపల్లి, జూలై 1 ప్రభాతవార్త:*

డాక్టర్స్ డే సందర్భంగా కామేపల్లి ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు నెల్లూరి చందన, జి.శిరీషలను బీజేపీ అటవీ భూ పరిరక్షణ రాష్ట్ర కన్వీనర్ భూక్యా శ్రీను నాయక్, మండల పార్టీ అధ్యక్షులు జర్పల రామారావు, జిల్లా నాయకులు పోలూరి రామచంద్రయ్య, మండల ప్రభారీ దిలీప్‌కుమార్‌లు శనివారం శాలువా కప్పి ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు.వైద్యులే అసలైన దేవుళ్లు అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది,పార్మాశిష్టు కొత్తపల్లి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.కొత్తపల్లి డాక్టర్స్ డే సందర్భంగా వారిపై ప్రత్యేక శీర్షికను రూపొందించి వారికి సమర్పించారు.

## జాతీయ సికిల్ సెల్ ఎనీమియా నిర్మూలన ప్రారంభం



*కామేపల్లి, జూలై 1 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం గరిడేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సికిల్ సెల్ ఏనీమియా పరీక్షలను శనివారం

నిర్వహించారు.ఈ సందర్భంగా వెల్నెస్ సెంటర్ డాక్టర్ సుదీప్ మాట్లాడుతూ.... ఇది వారసత్వ రుగ్మత అని తెలిపారు.సాధారణంగా ఎర్ర కణాలు గుండ్రము ఆకారంలో ఉండి సరళంగా కదులుతాయి.కొన్ని సందర్భాలలో అవి కొడవలి ఆకారం కానీ అర్ధ చంద్రాకారంలో కానీ ఏర్పడి జిగటగా నెమ్మదిగా కదలడం వలన ఇలాంటి రుగ్మత వచ్చే అవకాశం ఉందని తెలిపారు.వాటిని ముందుగానే గుర్తించడానికి ఈ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు దేవాసింగ్, సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఏఎన్ఎంలు అరుణ , నాగేంద్రమ్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## జనగర్జనను విజయవంతం చేయండి



*వైరా,జులై01,ప్రభాతవార్త:*

వైరాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి నిర్వాహణలో మాలోతు రాందాస్‌నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైరా నియోజకవర్గ సమన్వయ కమిటీ కర్త నందిగామ శ్రీధర్‌బాబు, మాజీ ఎంపి మల్లు రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో భట్టీవిక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 1365 కిలోమీటర్లు 107 రోజులు పూర్తయిన సందర్భంగా ఖమ్మంలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. వైరా నియోజకవర్గం నుండి 50వేల పైచిలుకు జనసమీకరణ జరగాలని, ఈ సభకు ఏఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధి, తెలంగాణ పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పాల్గొని భట్టీవిక్రమార్కకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారన్నారు. ఈ సభలో మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## నర్సింహారావుకు నివాళులు అర్పించిన ములుగు ఎమ్మెల్యే సీతక్క



*వైరా,జులై01,ప్రభాతవార్త:*

వైరా మున్సిపాలిటీ పరిధిలోని లీలాసుందరయ్యానగర్‌లో ఇటీవల వుయ్యూరి నర్సింహారావు మరణించారు. శనివారం ములుగు ఎమ్మెల్యే సీతక్క వుయ్యూరు నర్సింహారావు ఇంటికెళ్లి నర్సింహారావు చిత్రపటానికి నివాళులు అర్పించి నర్సింహారావు కుమారులను పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో చెరుకూరి కిరణ్, అప్పారావు, వెంకటేశ్వరరావు, శివ తదితరులు ఉన్నారు.

## మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ



*వైరా,జులై 01,ప్రభాతవార్త:*

వైరాలో మార్పు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శనివారం వైరా మున్సిపాలిటీ పరిధిలో జరిగిన 7 గ్రూప్4 పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులకు మార్పు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు గుడిమెట్ల రజిత ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రూప్4 ఎగ్జామ్స్‌కు హాజరైన సభ్యులకు సంస్థ నిర్వాహకులు శుభాకాంక్షలు తెలపడంతో పాటు గ్రూప్4 అభ్యర్థులతో వచ్చిన కుటుంబ సభ్యులతో సైతం మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేయడాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్‌రావు, కుదురుపాక నాగమణి, మాధవి, పద్మ, నాగమణి, శ్రీలత, ఉషారాణి, రోహన్, హేమంత్, గణేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం సభను జయప్రదం చేయండి: సీతక్క

కల్లూరు, జూలై 01, ప్రభాతవార్త

ఖమ్మం కాంగ్రెస్ కంచుకోట ఖమ్మం సభకు అధిక సంఖ్యలో హాజరై సభను జయప్రదం చేయాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తలను, అభిమానులను సానుభూతిపరులను కోరారు. కల్లూరు మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో సంభాని చంద్రశేఖర్ క్యాంప్ కార్యాలయంలో సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ములుగు ఎమ్మెల్యే సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఇచ్చింది తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. నిర్బంధంగా బెదిరింపుల హెచ్చరికలకు భయపడేది లేదని అందరూ ఐక్యంగా ఈ సభకు హాజరై జయప్రదం చేయాలని కోరారు. రాబోయే రోజుల్లో టీఆర్ఎస్‌ను బొంద పెట్టడం ఖాయం అని పేర్కొన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంతో పాటు



ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కంచుకోట అని వివరించారు. జిల్లాలోని మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయం అని అన్నారు. నియోజకవర్గంలోని సత్తుపల్లి, కల్లూరు, పెనుబల్లి, తల్లాడ, వేంసూరు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## వైభవంగా విష్ణు సహస్రనామపారాయణములు

మేళ్ళచెరువు జూలై 1 ప్రభాతవార్త

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా విష్ణుసహస్రనామ పారాయణములు, పంచామృతఅభిషేకములు, కుంకుమార్చనలు, పల్లకీసేవలు, భజనలు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచా ర్యులు, మోహనకృష్ణమాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గ్రూప్-4 పరీక్ష



నేరేడుచర్లటౌన్ జూలై 1 ప్రభాతవార్త

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన గ్రూప్ -4 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. నేరేడుచర్లలో 1296మంది అభ్యర్థులకు గాను 5 కేం ద్రాలు ఏర్పాటు చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల కేంద్రంలో 240మంది, శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 264మంది, ప్రగతి ఇంగ్లీష్ మీడియం లో 240 మంది, స్పందన జూనియర్ కళాశాలలో 312 మంది, సిటిసె ంట్రల్ స్కూల్‌లో 219 మంది అభ్యర్థుల కు ఈ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటల నుండి 12.30ని.ల వరకు, మధ్యాహ్నం 2.30గం.లనుండి 5 గంటల వరకు పరీక్షలు నిర్వహించారు. ఉదయం 8 గంటల నుండి అభ్యర్థులను పరీక్ష కేంద్రాలక అను మతించగా అభ్యర్థులు 8 గంటలకే పరీక్ష కేం ద్రాలకు వచ్చారు. 9.45ని.ల తరా ్వత పరీక్ష కేంద్రాలలోకి అనుమతి ఇవలేదు. దూర ప్రాంతాల నుండి వచ్చిన అభ్యర్థులు 9.45ల తర్వాత రాగా పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించలేదు. పరీక్ష సమయంలో స్థానిక జిరాక్స్ సెంటర్లను మూసివేయించారు. పరీక్ష కేం ద్రాల సమీపంలో 144 సెక్షన్ అమలు చేశారు. ఆయా పరీక్ష కేంద్రాలను తహసీల్దార్ వి.సరిత, ఎంపిడివో బి.శంకరయ్య లు పరిశీలించారు. ఎస్ఐ నవీన్‌కుమార్ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలను పర్యవేక్షించారు. గ్రూప్-4 పరీక్షల సందర్భంగా నేరేడుచర్ల పట్టణం కోలాహలంగా కనిపించింది. హోటళ్ల సందడిగా కనిపించాయి.

## ఘనంగా డాక్టర్ డే



మునగాల జూలై 1 ప్రభాతవార్త

వరల్డ్ డాక్టర్ డే సందర్భంగా వాసవిక్లబ్ గ్రేటర్, వనితాక్లబ్ మునగాల వారి ఆధ్వర్యంలో మునగాల ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ రవీందర్‌ను సత్కరించడం జరిగింది. అలాగే బస్టాండ్ దగ్గర సిమెంట్ బల్లను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ గవర్నర్ వంగవీటి గురుమూర్తి, ఆర్య వైశ్య పెద్దలు అర్వపల్లి శంకర్, వనితాక్లబ్అధ్యక్షులు అర్వపల్లి పద్మ, వాసవిక్లబ్ కార్యదర్శి చక్కా కిశోర్, కోశాధికారి అర్వపల్లి రామారావు, కళ్యాణిలు పాల్గొన్నారు.

## అన్నదానం ఏర్పాటు అభినందనీయం



తల్లాడ, జూలై 01, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సాధన కమిటి ఆధ్వర్యంలో 12 రోజుల నుండి అన్నదానం ఏర్పాటు చేయటం అభినందనీయం అని మండల పరిషత్ ఏఈ ఎం. అశోక్ అన్నారు. గ్రామపంచాయితీ కార్యాలయం ఆవరణలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ సాధన కమిటి చైర్మన్ మోదుగు ఆశీర్వదం ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేయటం ముదావహం అన్నారు. ఏ లక్ష్యం కోసం అయితే అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారో ఆ ఫలాలు వెనుకబడిన వర్గాలకు అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నాంపల్లి రాము, మేడి బవసయ్య, చెన్నయ్య, ఏసు, బోనాసి శ్రీను, బిసినేపల్లి వెంకటేశ్వర్లు, అద్దంకి ప్రసాద్, నాగన్న, సురేష్ పాల్గొన్నారు.

## మిత్రునికి ఆర్థిక సహాయం




మునగాల జూలై 1 ప్రభాతవార్త

మునగాల మండలం జగన్నాధపురం గ్రామంలో బొల్లం పరుశురామ్ అకస్మికంగా మరణించారు. వారి కుటుంబం ఆర్థిక ఉండటం వలన జగన్నాధపురం ఫ్రెండ్స్ తరపున వారి కుటుంబానికి రూ.21,000లు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.

## బాధ్యతలు స్వీకరించిన మరిపెడ సిఐ రాజు

మరిపెడ, జూలై01, ప్రభాతవార్త

మరిపెడ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన నూనావత్ సాగర్ ఐజి కార్యాలయానికి బదిలీ కాగా కొత్తగూడెంలో సిఐగా పనిచేసిన లావుడ్య రాజు శనివారం మరిపెడ సిఐగా పూర్తి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదన్నారు. చట్టాన్ని, ధర్మాన్ని, న్యాయాన్ని కాపాడేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని కోరారు.

## ప్రశాంతంగా గ్రూప్-4 పరీక్షలు

మహబూబాబాద్, జూలై1, ప్రభాతవార్త

జిల్లాలో 46సెంటర్‌లలో జరిగిన గ్రూప్-4 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు. శనివారం ఉదయం ప్రారంభమైన గ్రూప్-4 పరీక్షల్లో భాగంగా పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ పక్కన గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, మధ్యాహ్నం టిఎంఆర్ఎస్ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్ష సెంటర్‌లను తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించారు. పేపర్-1 పరీక్షకు 14205 మందికి గాను 11,864మంది హాజరయ్యారని, మధ్యాహ్నం పేపర్-2 పరీక్షకు 2387మంది అభ్యర్థులు గైర్హాజరు కాగా మొత్తంగా 83.19 హాజరు శాతం నమోదైంది.

## వైద్యులు సేవలు అభినందనీయం



కల్లూరు, జూలై 01, ప్రభాతవార్త

కల్లూరు ప్రభుత్వాసుపత్రిలో జాతీయ డాక్టర్స్‌డే కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నవ్యకాంత్, శ్రీ జన్య, శృతి వైద్యులను శాలువాతో సత్కరించి, వారి సేవలను కొనియాడారు. గత సంవత్సరం నుంచి గ్రామాల్లో వైద్య ఆరోగ్య సేవలు, పరిసరాల పరిశుభ్రత, దీర్ఘకాలిక వ్యాధులు, ఆరోగ్య జాగ్రత్తలు, పోషకాహారాలు, గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య సేవలు, అవగాహన సదస్సులు ఉప కేంద్రాల్లో తనిఖీలు, సిబ్బంది పనితీరు తదితర అంశాలపై గ్రామీణ ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ అతి తక్కువ కాలంలో ఎక్కువ సేవలను ప్రజలకు అందించటంలో ప్రజలలో ప్రజలు ఆదరాభిమానాలను పొందుతున్న వైద్యులను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ రేవతి, పర్యవేక్షకులు రామారావు, జనన మరణ ధృవీకరణ నివేదిక అధికారి ఛార్లెస్, సూపర్‌వైజర్ విజయశ్రీ, వసంత, ఎఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గ్రూప్ 4 పరీక్షలు



కల్లూరు, జూలై 01, ప్రభాతవార్త

కల్లూరులోని ఐదు కేంద్రాలలో గ్రూప్ ఫోర్ పరీక్షలు ప్రశాంతంగా అభ్యర్థులు వ్రాశారు. 5 కేంద్రాలలో 1344 మంది పరీక్షకు అభ్యర్థులు కాగా ఉదయం పరీక్షకు గాను 314 మంది గైర్హాజరు కాగా సాయంత్రం పరీక్షకు 317 మంది గైర్హాజరైనట్లు చీఫ్ ఎగ్జామినర్లు విజయభాస్కర్‌రెడ్డి, బాబ్జి ప్రసాద్‌లు తెలిపారు. బయట సహాయకులుగా వచ్చిన వారు మంచినీటికి ఇబ్బందులు పడ్డారు. హరితహారం మొక్కల క్రింద మరియు చెట్ల క్రింద చెట్టుకొకరు, పుట్టకొకరు పడుకొని సేద తీరారు. కాగా మరికొందరు కార్లలోనే ఏసీల క్రింద సహాయకులతో చంటి పిల్లలను జోలాలి పాడించారు. ఈ పరీక్షలకు నేలకొండపల్లి, అశ్వారావుపేట, ఖమ్మం, ముదిగొండతో పాటు ఆంధ్రాలోని శ్రీకాకుళం నాన్‌లోకల్ అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. బాలికోన్నత పాఠశాల వద్ద, ప్రతిభ డిగ్రీ కళాశాల వద్ద చెట్లు, టెంట్లు లేకపోవడం వలన సహాయకులు ఇబ్బందులు పడ్డారు.

## తల్లాడలో ఘనంగా వైద్యుల దినోత్సవం

తల్లాడ, జూలై 01, ప్రభాతవార్త



తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బంది వైద్యాధికారి డాక్టర్ రత్నమ నోహర్‌ను సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో వైద్య వృత్తి ఎంతో గౌరవప్రదమైన వృత్తేగాక జీవితాలతో ముడిపడి ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ జి. భాస్కర్, సూపర్‌వైజర్ కొత్తా పెద్ద పుల్లయ్య, అమృత రాజు, స్టాఫ్ నర్స్ నాగరాణి, సిబ్బంది పాల్గొన్నారు.

## కొల్లు శ్రీనివాస్‌కు డాక్టరేట్ ప్రదానం

*వడిగూడెం జూలై 1 ప్రభాతవార్త*

స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజనీతి శాస్త్ర అధ్యాపకుడిగా పని చేస్తున్న కొల్లు శ్రీనివాస్‌కు ప్రతిష్టాత్మకంగా ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. యూనివర్సిటీలోని ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ బి.అమరేందర్‌రెడ్డి పర్యవేక్షణలో సూర్యాపేట, భువనగిరి మున్సిపాల్టీలలో ఘన వ్యర్థాల నిర్వహణ తీరుపై పరిశోధన చేసి సమర్పించిన సిద్ధాంత గ్రంధాన్ని యూనివర్సిటి అధికారులు ఆమోదించారు. 2009లో ఉస్మానియా యూనివర్సిటి నుండి ప్రభుత్వ పాలనశాస్త్రంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన శ్రీనివాస్ 2010లో అధ్యాపక వృత్తిని ప్రారంభించారు. సరైన వ్యర్థాల నిర్వహణతో పర్యావరణాన్ని, ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించాలని శ్రీనివాస్ కోరారు. డాక్టరేట్ స్వీకరించడం పట్ల డిఐఈవో జానపాటి కృష్ణయ్య, కళాశాల ప్రిన్సిపాల్ మన్నెం సోమయ్య, లెక్చరర్లు, కార్యాలయ సిబ్బంది శనివారం ఆయనను అభినందించారు. మరిన్ని అవార్డులకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. తనకు డాక్టరేట్ రావడానికి సహకరించిన యూనివర్సిటీ అధ్యాపకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## వైద్యుల సేవలు మరువలేనివి



*కొండమల్లేపల్లి, జూలై 1 ప్రభాతవార్త*

వైద్యుల సేవలు మరువలేనివని రెయిన్‌బో స్కూల్ కరస్పాండెంట్ మారం ఆనంద్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సాగర్‌రోడ్డులోగల రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో డాక్టర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు డాక్టర్ల వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలతో వైద్యుల ప్రాముఖ్యత గురించి నాటకం నిర్వహించి డాక్టర్లకు ఉన్న ప్రాధాన్యత వివరించారు. వైద్యులు సమాజంలో వారి పాత్ర చిన్నారుల ఉపన్యాసంతో పలువురిని ఆకట్టుకున్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫర్హీన్ సుల్తానా, ఉపాధ్యాయులు బాలయ్య, ప్రత్యూష, శైలజ, సుష్మ, నాగమణి, నిఖిత, సువర్ణ, రాధిక, విజయలక్ష్మి, నిరీక్షణ, అశ్విత, శోభారాణి, మాధవి, సరస్వతి, వర్షం తదితరులు పాల్గొన్నారు.

## వామ్మో విత్తనాల..?

**-విత్తనాలు కొనుగోలు చేయడానికి జంకుతున్న రైతులు**



*మరిపెడ, జూలై1, ప్రభాతవార్త*

జూన్ నెలలో తొలకరి వానజల్లులు కురవడంతో రైతన్నల్లో ఉత్సాహం, ఉల్లాసం మొదలైంది. ఏ విత్తనాలు కొనాలో.. ఏ విత్తనాలు కొనొద్దో అంతుపట్టని అయోమయంలో అన్నదాతలు కొట్టుమిట్టాడుతున్నారు. మండలంలో ఏ గ్రామంలో చూసినా నకిలీ విత్తనాల బెడద రోజురోజుకి పెరుగుతూనే ఉంది. ఎటు చూసినా నకిలీ విత్తనాలు దర్శనమిస్తున్నాయి. ఏ కంపెని విత్తనాలు మంచివి, ఏ కంపెనీ విత్తనాలు నకిలీవో తెలుసుకోలేని పరిస్థితి నెలకొంది. ఐదురోజుల క్రితం మండలంలోని గుండెపుడి గ్రామంలో సుమారు 45కేజీల బిటి త్రి నకిలీ విత్తనాలు పోలీసులకు పట్టుబడడంతో అన్నదాతల్లో భయం మొదలైంది. నెంబర్ వన్, నకిలీ విత్తనాలు ఒకే పోలికతో ఉండడంతో రైతులు అయోమయంలో పడుతున్నారు. నకిలీ విత్తనాల సరఫరాను, నాసిరకం ఎరువులను అరికట్టేందుకు పోలీసులు ఒక వక్క పటిష్టమైన చర్యలు తీసుకుంటుంటే మరోవక్క నకిలీ విత్తనాలు రాత్రి,పగలు తేడా లేకుండా తెల్లవారుజామున దొంగచాటుగా రైతులకు మాయమాటలు చెప్పి వారి అమాయకత్వాన్ని ఆసరగా చేసుకొని వ్యాపారులు లక్షలు గడిస్తున్నారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు, పోలీసులు పటిష్టమైన ఏర్పాట్లు చేసి అమాయక రైతులను నకిలీ విత్తనాల బారి నుండి కాపాడాలని రైతులు వేడుకుంటున్నారు.

## జనగర్జన సభను విజయవంతం చేయండి

*గార్ల, జులై1 ప్రభాతవార్త:*



ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం పట్టణంలో నిర్వహించతలపెట్టిన జనగర్జన సభను విజయవంతం చేయాలని గార్లమండల జడ్పీటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ధనియాకుల రామారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళపల్లి కృష్ణగౌడ్ వేర్వేరు కార్యక్రమంలో కోరారు. ఈసభకు కనివిని ఎరగని రీతిలో జనసమీకరణ చేయాలని ఆమె సూచించారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశంలో రామారావు, కృష్ణ మాట్లాడుతు కెసిఆర్ కుటుంబ నియంత, ప్రజావ్యతిరేక పాలనతో ప్రజలు విసిగిపోయారని, రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారం చేపట్టనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు సుపరిపాలన తిరిగి ఇందిరమ్మ రాజ్యం తేవాలని సిఎల్పినేత మల్లు భట్టువిక్రమార్క ఆదిలాబాద్ నుండి ఖమ్మం వరకు వందలాది కిలోమీటర్ల సుదీర్ఘపాదయాత్ర ముగింపుగా ఖమ్మం జనగర్జనసభకు ఆయన రానున్నారన్నారు. మండలం నుండి కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

## ఝార్ఖండ్ ఐఐటిలో సీటు సాధించిన వినీషా

*గార్ల, జులై1 ప్రభాతవార్త:*



మండల పరిధి చిన్నకిష్టాపురం పంచాయితీ దేశ్యతండా గ్రామానికి చెందిన గంగావత్ పడిత్యా కవిత దంపతుల కుమార్తె వినీషా జెఈఈ అడ్వాన్స్‌డ్ ఆల్‌ఇండియా ఎస్టి విభాగంలో 1417వ ర్యాంకు సాధించి ధన్‌బాద్ (ఝార్ఖండ్) ఐఐటి కళాశాలలో సీటు సాధించింది. జెఈఈ అడ్వాన్స్‌డ్ ఆల్‌ఇండియా ఎస్టికెటగిరిలో మంచి ప్రతిభ కనబరిచి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచిపేరు తెచ్చిందని భవిష్యత్‌లో ఉన్నత స్థాయిలో ఎదగాలని గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గంగావత్ శ్రీనివాస్‌నాయక్, గ్రామస్తులు, ప్రముఖులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

*గార్ల, జులై1 ప్రభాతవార్త:*

విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయక పేరుకపోయిన విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధానకార్యదర్శి బాణోత్ దేవేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో 3850కోట్ల స్కాలర్‌షిప్, ఫీజురియాంబర్స్‌మెంటు పెండింగ్‌లో ఉన్నాయని, కెజిటూ పీజి ఉచితవిద్యను రాష్ట్రవ్యాప్తంగా వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనపథకాన్ని అమలు చేయాలని, ఫీజులపేరుతో విద్యార్థుల నుండి అక్రమంగా అధికమొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్న ప్రవేటు, కార్పోరేట్ కళాశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పాఠశాలలు ప్రారంభమైనా పాఠ్యపుస్తకాలు అందటం లేదని, పాఠ్యపుస్తకాలు అందక నాణ్యమైన విద్య ఎలాబోధపడుతుందని ఆయన ప్రశ్నించారు. విద్యార్థి సంఘాల నాయకులపై పెట్టిన అక్రమకేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు అబ్దుల్ కలాం, గణేష్, మహేందర్, ప్రవీణ్, జగదీష్, తదితరులున్నారు.

## ఆలయములంలో వేలం పాటలు కైవసం



*గార్ల, జులై1 ప్రభాతవార్త:*

మండల పరిధి మర్రిగూడెం గ్రామ సమీపంలో వెలసిన భూదేవి, శ్రీదేవి సమేత శ్రీవేట వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో దేవాదాయ ధర్మదాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన టెంటు సామాను సరఫరా, కూల్‌డ్రింక్సు కిరాణం అమ్ముకొనుటకు సదరు వేలంపాటలను కైవసం చేసుకున్నారని ఆలయ కార్యనిర్వహణ అధికారిణి నందనం కవిత తెలిపారు. వేలం పాటలో టెంటు సామాను సరఫరా మర్రిగూడెం గ్రామానికి చెందిన జాటోత్ కృష్ణ 2,16,000 రూపాయలకు, కూల్‌డ్రింక్సు, కిరాణం అమ్ముటానికి అజ్మీర కిషోర్ 50,116 రూపాయలకు హెచ్చుపాటతో వేలం పాటలను కైవం చేసుకున్నట్లు ఆమే పేర్కొన్నారు. వేలంపాట ఒకసంవత్సరం కాలపరిమితి ఉంటుందని సూచించారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్ అధికారి బి. బిక్షమాచారి, మేనేజర్ కె.వెంకటరెడ్డి, పంచాయితీ సర్పంచ్ భూక్య బుజ్జి, ఆలయకమిటి చైర్మన్ బాణోత్ అమర్‌చంద్, కమిటి ప్రధానకార్యదర్శి మాళోత్ రమేష్(గిరి), సభ్యులు నరేందర్, ప్రముఖులు పుల్లఖండం రమేష్‌బాబు, పోలీస్‌సిబ్బంది మంగిలాల్, రాము, గ్రామపెద్దలు, తదితరులున్నారు.




## విద్యార్థులు బాగా చదువుకుని మంచి పౌరులుగా ఎదగాలి: విజయమ్మ



*నేలకొండపల్లి, జూలై 1 ప్రభాతవార్త:*

విద్యార్థులు బాగా చదువుకుని మంచి పౌరులుగా ఎదగాలని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి సతీమణి కందాళ విజయమ్మ వెల్లడించారు. రాయగూడెం, అప్పలనర్సింహాపురం, కట్టుకాచారం, కొంగర, బుద్దారం గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల విద్యార్థినీ, విద్యార్థులకు శనివారం కందాళ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా ప్లేట్‌లు, గ్లాసులు ఆమె పంపిణీ చేసారు. అలాగే, రాయగూడెం, అప్పలనర్సింహాపురం, కట్టుకాచారం, బుద్దారం గ్రామాలలో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన 7గురి మృతులను పురస్కరించుకుని ఆయా మృతుల కుటుంబాలను ఆమె పరామర్శించారు. ఒక్కో బాధిత కుటుంబానికి రూ.10వేలు చొప్పున ఆర్థిక సహాయంను ఆమె అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్‌ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, స్థానిక ఏఎంసి చైర్మన్ నంబూరి శాంత, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గండు సతీష్, మండల బిఆర్‌ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నల్లాని మల్లికార్జున్, నంబూరి సత్యనారాయణ, కోటి శ్రీనివాసరావు, గారపాటి నర్సింహారావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి మెంబర్‌లు, ప్రభుత్వ పాఠశాలల హెడ్మాస్టర్‌లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పార్టు టైమ్ స్వీపర్‌ల నిరసన నిరాహారదీక్ష



*నేలకొండపల్లి, జూలై 1 ప్రభాతవార్త:*

తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలం లోని వివిధ ప్రభుత్వ పాఠశాలల పార్టు టైమ్ స్వీపర్‌లు శనివారం నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు నిరసన నిరాహార దీక్ష చేపట్టారు. ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న పార్టు టైమ్ స్వీపర్‌లను ఫుల్ టైమ్ స్వీపర్‌లుగా గుర్తించాలని, కనీస వేతనం రూ. 27వేలు ఇవ్వాలని, జీవో నెంబర్ 45 ప్రకారం తొలగించిన స్వీపర్‌లను తిరిగి విధులలోకి తీసుకోవాలని, మృతి చెందిన స్వీపర్‌లకు చెందిన కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు నినాదాలు చేస్తూ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల పార్టు టైమ్ స్వీపర్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్.ఇమాంఖాదర్, కార్యదర్శి బాల్య, నాయకులు బి.రాములు, సుఖ్యా తదితరులు పాల్గొన్నారు.

వామపక్షాలతో పొత్తు వ్యవహారం అటూఇటూగా ఉన్న నేపథ్యంలో అధికారపార్టీనేతల్లో ముందస్తు జాగ్రత్తలు మొదలయ్యాయి. పార్టీని అంటిపెట్టుకొని ఉన్న నేతలతోపాటు ఇంతకాలం పార్టీకి అంటీముట్టనట్లుగా ఉన్న నాయకులు సైతం ఎంఎల్ఏ రేసులో ఉండే ప్రయత్నాలకు శ్రీకారం చుట్టినట్లుగా కనిపిస్తోంది. ఒకవేళ వామపక్షాలతో భవిష్యత్‌లో పొత్తు వ్యవహారం బెడిసికొడితే టిక్కెట్ విషయంలో వెనకపడకూడదనే భావనతో ఆశావాహులు పావులు కదిపే పనిలో పడ్డారు. దీంతో ఇంతకాలం స్తబ్ధతగా ఉన్న రాజకీయాలు ఒక్కసారిగా చర్చనీయాంశంగా మారుతున్న పరిస్థితి భద్రాచలం నియోజకవర్గంలో చోటుచేసుకుంటున్నాయి.

ప్రభాతవార్త భద్రాద్రికొత్తగూడెం,క్రైంబ్యూరో



# ఇక్కడి మంత్రిని కాదని

**అక్కడి మంత్రి 'దయా'దాక్షిణ్యాలకోసం**

**మాజీమంత్రి దర్శకత్వంలో..**

**ఎంఎల్ఏ రేసులో ఎలాగైనా ఉండాలని**

**విభేదాల నడుమ విశ్వప్రయత్నాలు**

**ఊహల పల్లకీలో బిఆర్ఎస్ నేత**

**భద్రాద్రి సీటుకోసం పైరవీల జో(హో)రు**

**పక్క జిల్లా మంత్రి-చుట్టూ ప్రదక్షిణలు**

**స్థానిక మంత్రితో అంటీముట్టనట్లుగా...**

ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించి ఒక మంత్రి ఉన్నప్పటికీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన కొందరు బిఆర్ఎస్ నేతలు పక్కజిల్లాలకు చెందిన మంత్రులతో ఈ ప్రాంతానికి చెందిన ఎంఎల్ఏ సీటు కోసం పైరవీలు చేస్తున్నారనే ప్రచారం అధికారపార్టీలో నెలకొన్న డొల్లతనాన్ని ప్రస్ఫుటం చేస్తోంది. ఇప్పటికే ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని అధికారపార్టీకి పొంగులేటి రూపంలో తలెత్తిన తలనొప్పులను తగ్గించుకునే పనిలో ఉన్న బిఆర్ఎస్ అధిష్టానానికి ఇక్కడ బిఆర్ఎస్ నేతల సొంత తెలివితేటల వ్యవహారాలు మరింత తలనొప్పిని తెచ్చిపెడుతున్నాయన్నది సత్యం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్క సీటుకూడా అధికారపార్టీకి దక్కకుండా చేయాలనే లక్ష్యంతో అటు రేవంత్‌రెడ్డి ఇటు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్తున్న నేపథ్యంలో భద్రాద్రి జిల్లాలో ని భద్రాచలం నియోజకవర్గంలో ఎంఎల్ఏ సీటుకోసం ఓ నాయకుడు పైరవీల బాటపట్టడం రాజకీయంగా చర్చలకు దారితీస్తోంది. సీటు కోసం ప్రయత్నం చేయడం తప్పుకానప్పటికీ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి ఉన్నా ఆయన్ని తక్కువగా చేస్తూ వేరేజిల్లాకు చెందిన మంత్రిచుట్టూ భద్రాద్రి నేత ప్రదక్షిణలు చేయడం రాజకీయంగా అధికారపార్టీకి నష్టం అనే చెప్పవచ్చు.

### సీటు కోసం కోటికష్టాలు.

వామపక్షాలతో దాదాపు పొత్తు ఉండదనే భావనతో ఉన్న భద్రాచలం నియోజకవర్గం బిఆర్ఎస్ నేతలు పార్టీ తరుపున పోటీచేయాలనే లక్ష్యంతో ఎంఎల్ఏ సీటుకోసం ప్రయత్నాలు ప్రారంభించారు. అందులో భాగంగా భద్రాద్రికి చెందిన ఓ బిఆర్ఎస్ నేత తనకు సీటును ఎలాగైనా ఇప్పించేలా అధిష్టానాన్ని ఒప్పించాలంటూ (ఖమ్మంజిల్లాకు చెందిన ఓ మాజీ మంత్రివర్గీయుడు) వరంగల్ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నాడట. అక్కడ ఓ మంత్రి ద్వారా తనసీటును ఖరారు చేసుకోవాలనే తలంపుతో సదరు ఆనేత వరంగల్ కేంద్రంగా రాజకీయంగా పావులు కదుపుతున్నారని సమాచారం. ఖమ్మం జిల్లాకు చెందిన ఓ మాజీ మంత్రిద్వారా వరంగల్‌లో ఓ మంత్రిచుట్టూ తిరుగుతూ ఉన్న బిఆర్ఎస్ నేత తనకే సీటువచ్చే అవకాశాలు ఉన్నాయనే ప్రచారం చేస్తున్నారని తెలుస్తోంది. దీంతో భద్రాద్రి బిఆర్ఎస్‌లో లుకలుకలు మొదలైనట్లుగా తెలుస్తోంది.

### ఇక్కడ మంత్రిని తక్కువచేస్తారా..?

అధికారపార్టీ తరపున భద్రాచలం ఎంఎల్ఏ సీటుకోసం బిఆర్ఎస్ నేత చేస్తున్న ప్రయత్నాలపై కొత్త రకం వాదనలు, విమర్శలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి ఖమ్మంజిల్లాకు సంబంధించి ఒక మంత్రి ఉండగా ఆయన్ని కాదని పక్కజిల్లా మంత్రుల చుట్టూ సీటు కోసం చక్కర్లు కొడితే స్థానికంగా వ్యతిరేకతరాదా..?అనే ప్రశ్నలు బిఆర్ఎస్ అభిమానుల్లో వ్యక్తం అవుతున్నాయి. ముఖ్యంగా ఇక్కడి మంత్రికి సంబంధించి అభిమానులు ఈ వ్యవహారాన్ని సీరియస్‌గానే తీసుకుంటున్నారు. ఈ జిల్లాకు చెందిన మంత్రి ఉండగా ఆయన్ని తక్కువగా చేస్తూ వేరేమంత్రులతో పైరవీలు చేయడంద్వారా పార్టీని బలహీనపర్చడమేఅవుతోందనే భావన అధికారపార్టీనేతల్లో వ్యక్తమౌతోంది. అసలే ఉమ్మడి ఖమ్మంజిల్లాలో మంత్రిని లక్ష్యంగా చేసుకొని ప్రతిపక్షం రాజకీయంగా దూకుడు పెంచుతున్న నేపథ్యంలో ఇక్కడ సాక్షాత్తూ అధికారపార్టీ నేతలే అదే మంత్రిని లెక్కచేయకుండా పక్కజిల్లాకు చెందిన వారితో పార్టీ టిక్కెట్ కోసం ప్రయత్నాలు చేయడం ప్రతిపక్షాలకు విమర్శించే అవకాశాన్ని ఇచ్చినట్లే అవుతోందనే ఆవేదన బిఆర్ఎస్ నేతల్లో వ్యక్తమౌతోంది.



## కమనీయం .. రమణీయం రామయ్య కళ్యాణం..

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## ముువ్వా విజయ్‌బాబును హత్య చేస్తామంటూ పోస్టర్లు వెలసిన ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదు

**-సీపీ విష్ణు ఎస్.వారియర్**

ఖమ్మం క్రైం, ప్రభాతవార్త :

మువ్వా విజయ్‌బాబును చేస్తామంటూ పోస్టర్లు వెలిసినట్లు మీడియా, సామాజిక మాధ్యమాలలో వస్తున్న ఆరోపణలలో ఎలాంటి వాస్తవం లేదని సీపీ విష్ణు ఎస్.వారియర్ శనివారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. మువ్వా విజయ్‌బాబును చంపుతామంటూ పోస్టర్లు వెలిసినట్లు మీడియా, సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణలకు, వార్తలకు ఎటువంటి ప్రాథమిక ఆధారాలు పోలీసుల విచారణలో లభించలేదని, అదేవిధంగా ఈ ఘటనపై ఎవరూ కూడా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయలేదని పోలీసు కమీషనర్ విష్ణు ఎస్.వారియర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉద్దేశ్యపూర్వకంగా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు సామాజిక మాధ్యమాలలో కొందరూ తప్పుడు ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ప్రధానంగా గతంలో ఎప్పుడు మువ్వా విజయ్‌బాబుకు ప్రాణహాని ఉందని, అతను కానీ వారి తరుపున కానీ ఎవరు పోలీసులకు ఫిర్యాదు చేసిన సందర్భాలు జిల్లాలో లేవని పేర్కొన్నారు. అదేవిధంగా ప్రస్తుత పోలీసు శాఖలో ఉన్న ముప్పు జాబితాలో కూడా మువ్వా విజయ్‌బాబు పేరు లేదని స్పష్టం చేశారు. తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఊహాజనితమైన తప్పుడు కథనాలు సృష్టించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ప్రశాంతంగా ఉన్న జిల్లాలో అలజడి సృష్టిస్తే చట్టరమైన చర్యలు తీసుకుంటామని పోలీసు కమీషనర్ తెలిపారు.

## పార్టీకి పట్టిన దరిద్రం పోయింది

**-పోడు పట్టాలు గిరిజనులకు గొప్ప వరం**

**- పదికి పది సీట్లు గెలుస్తాం**

**-మాకెవరూ పోటీ లేరు**

**ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

మణుగూరు, ప్రభాతవార్త, జులై 01:

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పార్టీకి పట్టిన దరిద్రం పోయిందని, అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేనివారు ఇప్పుడు ప్రతిపక్షంలో ఏమీ చేస్తారని, ఇక జిల్లాలో పదికి పది సీట్లు గెలుస్తామని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తనకు తాను ఎంతో ఊహించుకుంటున్నారని, డబ్బు అహంకారంతో మాట్లాడుతున్నారని అన్నారు. ఆయన శనివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏజెన్సీలో పోడు



పట్టాలు గిరిజనులకు గొప్ప వరం అని జల్ జంగిల్ జమీన్ కొమురం భీం పోరాటానికి ఫలితం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌తో సాధ్యమైందన్నారు. గిరిజనులకు భూమి హక్కు పత్రాలు ఇవ్వడంతో పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందన్నారు. ఈ పోడు ఫలాలను ప్రజలకు అదించేందుకే తాను పార్టీ మారానని, ఇచ్చిన మాట సీఎం కేసీఆర్ నిలబెట్టుకుని గిరిజనలకు దేవుడు అయ్యారని అన్నారు. బీజేపీ వంద కోట్ల ఆఫర్ ఇచ్చిన తిరస్కరించామని అన్నారు. పినపాక నియోజకవర్గం డెవలప్‌మెంట్‌కు వంద కోట్లు బహుమతి తీసుకువచ్చానని అన్నారు. ప్రభుత్వం పోడు సాగు చేసుకుంటున్న గిరిజనులకు హక్కు పత్రాలు ఇచ్చి గొప్ప గౌరవం నిలబెట్టిందన్నారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వడంతోపాటు ఈ విషయంలో రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేసిందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇక పోటీ లేదని నూటికి నూరు శాతం పది సీట్లు గెలుపొందుతామన్నారు. డ్రామాలు, నాటకాలు ఆడేవారు వెళ్లిపోయారని, 2023 తర్వాత వీరెవరూ కనిపించరన్నారు. ఇప్పుడు పార్టీలో వజ్రాలు మిగిలాయన్నారు. పోడు భూముల సమస్య సీఎం దృష్టికి తీసుకెళ్లలేని కొందరు సన్నాసులు ఇప్పుడు మాట్లాడుతున్నారని విమర్శించారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి తనకు 500 ఎకరాల పోడు భూమి ఎక్కడ ఉందో చెప్పాలన్నారు. ప్రజలను నమ్ముకున్న మాకే పట్టం కడతారని, కమ్యూనిస్టులు ఏలిన జిల్లా చైతన్యం కలిగిన ప్రజలు ఉన్నారని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కొలేటి భవానీశంకర్, అడపా అప్పారావు, బొలిశెట్టి నవీన్, ఎడ్ల శ్రీను, వట్టం రాంబాబు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, సాగర్‌యాదవ్, జావీద్‌పాషా, సకిని బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

